ANDHRA JYOTHI Vijayawada. Regd. No. H 543 ★★ Telephone: 4343

ఉదయం 122157

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పేపెంటో ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ.2.

నంపుటి 7 :: సంచిక 97 | విజయవాడ, అక్టోబర్ 7, 1966 శుక్రవారం | 6 పేజీలు :: 10 పైసలు

భార్యల ఫిర్యాదు

న్యూయార్క్, అక్టోబర్, 6 - "నేను చెప్పేది మీరు బొత్తిగా వినరం లే"దని సాధారణంగా భార్యలు భర్తలపై అరుస్తూ చేసే ఫిర్యాదులో కొంత నిజం లేకపోలేదు. పురుషులకు వయస్సు పైబడిన కొద్దీ స్త్రీల గొంతులో నుంచి పెద్ద పెద్ద ధ్వనులను వినే శక్తి సన్నగిల్లి పోతుందని నార్త్ వెస్టర్న్ యూనివర్శిటీలో ధ్వని శాస్త్రాధ్యాపకుడు డాక్టర్ రేమాండ్ కాఫ్‌కార్డ్ చేసిన పరిశోధనలో తేలింది.

వచ్చే ఎన్నికలలో లోకసభకు సంజీవరెడ్డి, సంజీవయ్యల పోటీ

విశాఖపట్నం, కర్నూలు నియోజకవర్గాలను ఎంచుకొన్నారట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 6—

కేంద్ర మంత్రులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య 1967 ఎన్నికలలో లోకసభకు పోటీ చేస్తారు.

ఉభయులు ఇప్పుడు రాజ్య సభ సభ్యులు. కడచిన ఎన్నికలలో శ్రీ సంజీవరెడ్డి రాజ్య సభకు ఎన్నికయారు. ఆయన పదవీకాలం ఆరు సంవత్సరాలు.

శ్రీ సంజీవయ్య రాజ్యసభ సభ్యత్వం 1970 లో ముగుస్తుంది.

కడచిన ఎన్నికలలో ఉభయులు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికయారు.

కేంద్రంలో మంత్రులుగా నియమితులయిన తరువాత కావలసిన్యాంకు రాజీనామాలు చేశారు.

శ్రీ సంజీవయ్య కర్నూలు లోకసభ నియోజకవర్గం (పట్నం) నుంచి పోటీ చేయనున్నారు.

శ్రీ సంజీవరెడ్డి విశాఖపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేయ సంకల్పించవచ్చు. ఈ విషయం ఇంకా స్పష్టపడలేదు. ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేయవలసినదిగా రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రధానిని అభ్యర్థించారు.

అయితే ఆమె తన స్వరాష్ట్రం నుంచి పోటీ చేయ సంకల్పించినట్లు తెలుస్తున్నది.

శ్రీమతి ఇందిర ఎన్నికల ప్రచారానికి తారల సహకారం

లండన్, అక్టోబర్ 6— వచ్చే జనవరి ఎన్నికలలో ప్రధాని ఇందిరా గాంధి పోటీచేసే నియోజకవర్గంలో తమ తరపున ప్రచారం చేయడానికి కొందరు నిపుణ తారలు ముందుకు వస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రధాని తరపున ప్రచారం చేయగలమని ఇలా ముందుకు వచ్చిన వారిలో జిగ్లర్, టిలీవ్‌టమార్, సైమండ్‌కూంబ్, పట్రిక్, ధర్మేంద్ర, శశికపూర్, వహీదా రెహమాన్, సంధ్యా ప్రభృతులున్నారు.

అయితే, ప్రధాని పేరి సహకారాన్ని స్వీకరించడానికి అంగీకరించారో, లేదో ఇంకా తెలియలేదు.

జనరల్ అసెంబ్లీలో దక్షిణాఫ్రికా ప్రతినిధి ప్రసంగం

ఆఫ్రికన్ రాజ్యాల వాకౌట్

న్యూయార్క్, అక్టోబర్ 6 — నైజీరియా అఫ్రికా పై చర్చకు సమాధానం చెప్పడానికి దక్షిణాఫ్రికా ప్రతినిధి రోడ్ డివిడ్ రిచ్ లేచినప్పుడు గానే ఆఫ్రికన్ రాజ్యాల ప్రతినిధులు నిన్న రాత్రి జనరల్ అసెంబ్లీ వాకౌట్ చేశారు.

ఇదే సమస్యపై దక్షిణాఫ్రికా ప్రతినిధి కొమ్మిదేళ్ళక్రితం ప్రసంగించడానికి లేచినప్పుడు కూడా ఆఫ్రికన్ రాజ్యాల ప్రతినిధులు వాకౌట్ చేశారు.

పారవాక్‌లోకి పాయుధదుండగుల అక్రమ ప్రవేశం

70 మంది పట్టివేత

కొలంబో, అక్టోబర్ 6— రాష్ట్ర ప్రభుత్వాన్ని బలప్రయోగంద్వారా కూలద్రోయడానికి పన్నాగాలు, సాదాలోకి పలువురు సాయుధ దుండగుల అక్రమంగా ప్రవేశించినట్లు పలిసియా ప్రధాని టి. బండారునాయకే నిన్న ఇక్కడ చెప్పారు.

వీరు ఇండోనేషియా సరిహద్దులను దాటి తూర్పులో ప్రవేశించారు.

తూర్పు మలేషియన్ రాష్ట్రంలో కమ్యూనిస్టులకల్లా ఏర్పడిన ప్రమాదాన్ని గురించి మంత్రి వర్గం చర్చించిన తర్వాత పత్రికల వారితో మాట్లాడుతూ ఇండోనేషియాపైపు నుంచి తుపాకులతో ఇప్పటివరకు 70 మందిని మలేషియా రక్షణ దళాలు అరెస్టు చేసినట్లు ప్రధాని అబ్దుల్ రహ్మాన్ చెప్పారు.

డాక్టర్ కె. ఎల్. రావు

విజయవాడ నియోజకవర్గం నుంచి తిరిగి పోటీకి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6 — కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ సహాయమంత్రి డాక్టరు కె. ఎల్. రావు విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి కాంగ్రెసు టిక్కెట్ కోసం దరఖాస్తు పెట్టుకున్నారు.

డాక్టర్ రావు కిందటిసారి విజయవాడ నియోజకవర్గం నుంచి లోకసభకు ఎన్నికైనారు.

గిండిలోని హిందూస్థాన్ టెలిప్రింటర్స్ ఫ్యాక్టరీలో దాదాపు 700 మంది కార్మికులు కేంద్రప్రభుత్వ ప్రమాణంపై ఇంటి అద్దెలు చెల్లించమని సమ్మె చేయాలని కోరుతూ అక్టోబర్ మూడవ తేదీన సమ్మె ప్రారంభించారు.



విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఏ విధంగా తొలగించడమనే సమస్య కేంద్ర ప్రభుత్వాన్ని ప్రస్తుతం బాధిస్తున్నది

"సమస్యల పరిష్కారానికి శాంతియుత పద్ధతులను అవలంబించండి"

విద్యార్థులకు కేంద్ర హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాథీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 6—

విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి శాంతియుత పద్ధతులను అవలంబించాలని కేంద్రహోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాథీ నేడు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాథీ నేడు విద్యార్థులకు ఒక విజ్ఞప్తిచేస్తూ తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి శాంతియుత మార్గాలను అవలంబించాలని అన్నారు.

విద్యార్థులకు కొన్ని ఇబ్బందులున్నాయని అయితే లాఠీచార్జీలు, పోలీసు కాల్పులు విద్యార్థులలోని క్రమశిక్షణారాహిత్యాన్ని పరిష్కరించలేవని కూడా ఆయన అన్నారు.

"విద్యార్థులు జాతీయ క్రమశిక్షణ" అనే అంశంపై చర్చకు ఆయన నేటి ఉదయం ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి భవనంలో విద్యార్థులు వచ్చే అయిదు పది సంవత్సరాలలో పెద్ద బాధ్యతను నిర్వహించవలసి వుంటుందని అన్నారు.

అనుక్షణ బిహార్ అశ్వత్థామ తుపర్చుడ ఏర్పాటుచేయడం జరిగినది.

ఉద్యోగాలకోసం మాత్రమే విద్యార్థులు విద్యార్థన చేరాయరాదని. దేశ భద్రతలను నిర్వహించడానికి సంసిద్ధులుగా వుండాలని, సమాజాన్ని తమతోపాటు ముందుకు తీసుకెళ్ళాలని శ్రీ హాథీ అన్నారు.

జాతీయతలుగా విద్యార్థులు నిర్వహించవలసిన పాత్రపట్ల తోటివారి జీవితంలో ఎంతో ఉత్సాహకరం, ఆనందాయకమైనదని ఆయన వివరించారు.

విద్యార్థులు పట్టాభద్రతతోపాటు దక్షత పరవడి కూడా అలవరచుకోవాలని ఆయన అన్నారు.

మహాత్మాగాంధి బోధించిన అహింసను గురించి ఆయన ప్రస్తావించి, హింసాయుత పద్ధతులు విద్యార్థుల కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేయజాలవని అన్నారు.

విద్యార్థులలోని తత్వాహంద్వారా ఎన్నో నుంచి ఏమలు సాధించవచ్చునని ఆయన అన్నారు. ఈ శక్తి సామర్థ్యాలు వినాశకర కార్యక్రమాలకు కూడా వినియోగపడవచ్చునని, కాని విద్యార్థులు పెద్ద తోవన పోరాదని ఆయన అన్నారు.

ఆందోళనల సందర్భంలో ప్రజల ఆస్తి పాసులను నాశనం చేయడం గురించి ఆయన ప్రస్తావించి ఈ విధంగా చేయడంద్వారా రాజకీయ పార్టీలవారు విద్యార్థులను చేర్చుకొనడాన్ని తప్పక నిర్వ్యాపిస్తారని అన్నారు.

పార్లమెంటులోను విద్యార్థులకు ప్రాతినిధ్యం వుండాలని వారు అభిప్రాయంలో మారిందారు.

బీహార్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శ

పాట్నా, అక్టోబర్ 6— ఇటీవల సమస్తిపూర్, దర్భాంగాలలో పోలీసు కాల్పులు జరిపినందుకు ప్రభుత్వాన్ని నిన్న బిహార్ అసెంబ్లీలో ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించడం జరిగినది.

ఎస్. ఎస్. పి, కమ్యూనిస్టు, పి. ఎస్. పి పక్షాలు ప్రభుత్వ చర్యను విమర్శించాయి.

గోంక్‌పూర్‌లో హర్తాళ్

గోరక్‌పూర్, అక్టోబరు 6 — గోరక్‌పూర్‌లో నిన్న పూర్తి హర్తాళ్ జరిగినది.

విద్యార్థుల కార్యాచరణ సంఘం విజ్ఞప్తి మేరకు హర్తాళ్ జరిగినది.

నాగభూమిలో యుద్ధ విరమణ గడువును అక్టోబర్ 15 నుంచి మరి రెండు మాసాలు పొడిగిస్తూ అస్సాం గవర్నర్ ఉత్తరువు చేసినట్లు కోహిమా వార్త.

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించకపోతే...

రాష్ట్రంలో శాంతికి భంగం కలగవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

పాలకొల్లు, అక్టోబర్ 6—

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కేంద్రం సముచితమైన నిర్ణయం గైకొనాలని, లేకపోతే ఆంధ్ర ప్రదేశ్‌లో శాంతికి భంగం కలిగే ప్రమాదం వున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.

విశ్వ జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ తాను వెదరించాలన్న దృష్టితో ఇలా చెప్పడంలేదని, అయితే ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రకు వ్యతిరేకంగా ఏదైన నిర్ణయం తీసుకున్న పక్షంలో రాష్ట్రంలో శాంతికి భంగం కలిగే పరిస్థితి లేర్పడవచ్చునన్నది వాస్తవమని అన్నారు.

రాష్ట్ర ప్రజలంతా సమైక్యంతో కృషి చేస్తే ఈ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కేంద్రానికి సవాలు చెప్పి దానిని సాధించుకొనవలసినదని ముఖ్యమంత్రి వివరించారు.

ఏమైనా ఇది పెద్ద సమస్య అని, ప్రజలు అందరందరు, పూర్తి సహకారం లేకపోతే కానుగాని, మరొక నాయకుడుగాని దీనిని సాధించడం కష్టమని అయన చెబుతూ తన కృషి సఫలమవడం కొరకు కేంద్రప్రభుత్వంతో ఆంధ్ర మంత్రులు సహకరించగల రన్నఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ఉక్కు ఫ్యాక్టరీ మూడవదిపై రాష్ట్రంలో ఆందోళనలు తలెత్తకుండేవిధ అవసరంలేకుండా చూడాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్రానికి విజ్ఞప్తిచేశారు.

ఉక్కు ఫ్యాక్టరీపరలనే గోదావరిబరాజ్, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పథకాలు తుర్పిక పరిశ్రమ విస్తరణ పథకాలపంటివి బృహత్తర సమస్యలని, మనమంతా విజ్ఞతతోను, ధైర్యస్థైర్యాలతోను వ్యవహరిస్తే యివన్నీ సాధనకూలంకాగలవని ఆయన అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసులో యిటీవల జరిగిన సంఘటనలను గురించి అయన ప్రస్తావించి ప్రదేశ్ ఎన్నికల సందర్భంలో పట్టుని ఎన్నిక సందర్భంలో రాజకీయరంగంలో ప్రశాంతత కొంత నన్నగిల్లినదని, అయితే ప్రజల సహకారంతో దాని పరిగణించగలమని అన్నారు.

ఇక పరిపాలన, విస్మరించి అంతా కలసి కట్టుగా పనిచేయాల్సిందే తన అభిమతమని ముఖ్యమంత్రి చెప్పారు.

కృష్ణాజిల్లాలో కాంగ్రెసు అభ్యర్థులు

విజయవాడలో మంత్రుల సంప్రతింపులు

విజయవాడ, అక్టోబర్ 6— ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ ఎ. సి. మల్లారెడ్డి, ఆరోగ్యశాఖామంత్రి శ్రీనివాసప్రసాద్, మద్య నిషేధ శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావులు నేడిక్కడ ప్రభుత్వ అతిథి గృహంలో సమావేశమై కృష్ణాజిల్లాలో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం విషయంపై సంప్రతింపులు జరిపినట్లు తెలుస్తున్నది.

పరిశ్రమలలో రెండు వేలమంది పవర్‌లూమ్ కార్మికుల సమ్మె

బొంబాయి, అక్టోబర్ 6 — థానాలో సమ్మెచేస్తున్న రెండు వేలమంది పవర్‌లూమ్ కార్మికుల గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీలను ప్రయోగించారు.

కార్మికులు రాళ్ళువిసరగా పోలీసులకు దెబ్బలు తగిలాయి.

గోదావరి బరాజ్‌కు ఈ ఏడే శంకుస్థాపన

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

ఉచ్చిలి పంపింగ్ స్కీముకు ప్రారంభోత్సవం

అంబాజీపేట, అక్టోబర్ 6—

గోదావరి నదిపై బరాజ్ నిర్మాణానికి ఈ సంవత్సరంలోగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిచే శంకుస్థాపన చేయించడానికి తగు ప్రయత్నాలు జరుపుతున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం ఉచ్చిలి గ్రామంలో పంపింగ్ స్కీముకు ప్రారంభోత్సవం చేస్తూ వెల్లడించారు.

కాకినాడ తాలూకా ఉచ్చిలి గ్రామంలో 1.57 లక్షల ఖర్చుతో నిర్మించిన ఈ పంపింగ్ స్కీము క్రింద 1966 ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యం కలిగించగలమని ఈ పథకానికి 1963 సంవత్సరంలో మంత్రి శ్రీ పి. వి. సుబ్బారెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం పిఠాపురం నుంచి కోనసీమకు వాగానే శ్రీ రుద్రరాజు రామలింగరాజు అయనకు స్వాగతం చెప్పారు.

కేంద్ర ఆరోగ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ పి. ఎస్. మూర్తి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కృష్ణంరాజు బహదూర్, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సత్యనారాయణరావు, పీసీసీ శ్రీ మల్లారెడ్డి, ఇతర పట్టుగ్రామీయులు ఎన్. గణేశ్వరరావు, దంటు రామ్మోహనరావు, వర్మ మూర్తిరావు మహ్మద్ ఇస్మాయిల్, జిల్లా కలెక్టర్ శ్రీ అనసూయల్లా గేవన్, విద్యుచ్ఛక్తి పథకాలు తుర్పిక పరిశ్రమ పథకాలపంటివి బృహత్తర సమస్యలని, మనమంతా విజ్ఞతతోను, ధైర్యస్థైర్యాలతోను వ్యవహరిస్తే యివన్నీ సాధనకూలంకాగలవని ఆయన అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసులో యిటీవల జరిగిన సంఘటనలను గురించి అయన ప్రస్తావించి ప్రదేశ్ ఎన్నికల సందర్భంలో పట్టుని ఎన్నిక సందర్భంలో రాజకీయరంగంలో ప్రశాంతత కొంత నన్నగిల్లినదని, అయితే ప్రజల సహకారంతో దాని పరిగణించగలమని అన్నారు.

ఇక పరిపాలన, విస్మరించి అంతా కలసి కట్టుగా పనిచేయాల్సిందే తన అభిమతమని ముఖ్యమంత్రి చెప్పారు.

తాజావార్త

హైదరాబాద్, అక్టోబర్ 6—విద్యార్థులకు పోలీసులకు వర్మ నేడిక్కడ జరిగిన సంఘర్షణలో ఇద్దరు వ్యక్తి చెందగా 12 మందికి గాయాలు తగిలాయని అధికార వర్గాలు అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, మరొక కానిస్టేబుళ్ళు, కొంతమంది హోంగార్డులకు ఈ సంఘటనలో గాయాలు తగిలాయి.

సయీద్, పీసీ ఇంజనీరు శ్రీ మల్లారెడ్డి ప్రభృతులు ముఖ్యమంత్రి వెంట వున్నారు.

ఉచ్చిలి గ్రామంలో పంపింగ్ స్కీముకు ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటైన సభకు కేంద్ర ఆరోగ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ పి. ఎస్ మూర్తి అధ్యక్షత వహించారు. రైతుసంఘం అధ్యక్షుడు శ్రీ అయ్యగారి సుబ్బారావు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

పీసీ ఇంజనీరు శ్రీ మల్లారెడ్డి ఈ సందర్భంగా సభలో ప్రసంగిస్తూ, తెల్లాలో మరుగు నీటి పారుదల సౌకర్యాలు కలిగించాలని, గోదావరి బరాజ్‌ను సత్వరం ఏర్పాటు చేయాలని అన్నారు. గోదావరి డెల్టా ప్రాంతాలలో మరుగు నీటి ఎకరాల భూమి ఈ విధమైన పంపింగ్ స్కీముల క్రింద సాగుచేయడం తున్నట్టు తెలియజేశారు.

విదేశ సహాయంలో 11 కోట్ల డాలర్ల కోత

అమెరికా సెనేట్ నిర్ణయం

ఢిల్లీ, కరాచీలకు ఆయుధ సహాయం పునరుద్ధరించేవకాశాలు వుండబోవట

వాషింగ్టన్, అక్టోబర్ 6—

ఇండియా, పాకిస్తాన్‌లకు ఆయుధ సహాయాన్ని తిరిగి ప్రారంభించకుండా నిషేధించాలన్న లక్ష్యంతో అమెరికా విదేశ సహాయం బిల్లులో 11 కోట్ల డాలర్ల మేరకు సెనేట్ కోత విధించింది.

విదేశ సహాయం బిల్లులో ఆయుధ సహాయానికి సంబంధించిన మొత్తంలో 4.8 కోట్ల డాలర్లకు తగ్గించాలని కోతతో ప్రతిపాదించిన తీర్మానాన్ని సెనేట్ 47-27 ఓట్ల తేడాతో ఆమోదించింది.

ఈ కోతవల్ల ఇండియా, పాకిస్తాన్‌లకు ఆయుధ సహాయాన్ని తిరిగి ప్రారంభించడం కుదరదు. మరొక ప్రతిపాదన ప్రకారం సెనేటర్ ఎడ్వర్డ్ కెనెడీ చెప్పారు.

ఆ రెండు దేశాలకు ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని విరమించేశారు.

ఆయుధేతర సహాయంలో కూడా కోత విధించారు. ఈ కోత పరిమితంగా గత అక్టోబరు నెలతో ప్రారంభమైన ఆర్థిక సంవత్సరంలో విదేశ సహాయం 203 కోట్ల డాలర్లకు తగ్గుతుంది.

ఆయుధ సహాయం లభ్యత ఆయుధాల విక్రయాన్ని కూడా తగ్గించవచ్చునని ఆయన అన్నారు.

ఇండియా, పాకిస్తాన్ మధ్య 1965 సెప్టెంబర్‌లో యుద్ధం జరిగినప్పుడు ఆ రెండు దేశాలకు అమెరికా ఆయుధ సహాయాన్ని నిలిపివేసింది.

ఢిల్లీలో విద్యార్థుల ప్రదర్శనకు ఎస్. ఎస్. పి. సన్నాహాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6— లోకసభ శీతాకాల సమావేశం ప్రారంభమయిన రోజున (వచ్చే నెల ఒకటవ తేదీ) ఢిల్లీలో విద్యార్థుల యాత్ర"ను జరపాలని సంయుక్త సోషలిస్టు పార్టీ యువజన విభాగం నిర్ణయించినది.

ఈ యాత్రలో ఉత్తర ప్రదేశ్, బిహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ విద్యార్థులు పాల్గొంటారు.

విద్యార్థుల అల్లర్లకు పరిష్కార మార్గం

జమ్మూ, అక్టోబర్ 6—రాష్ట్రంలో విద్యార్థుల అల్లర్లను అరికట్టడానికి కేంద్ర హోం మంత్రికి ఒక పథకాన్ని సూచించేందుకు విద్యార్థుల ప్రతినిధివర్గం నిన్న ఇక్కడనుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళినది.

విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పీసీ పింగ్ ప్రతినిధివర్గానికి నాయకులు.

విద్యా సంస్థలను జాతీయం చేయాలని.

కమిషన్ ఏజెంట్లు అమ్మే వ్యవసాయోత్పత్తులపై పన్ను మినహాయింపు

— రాష్ట్రప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 6 —

వ్యవసాయోత్పత్తులు విక్రయించే కమిషన్ ఏజెంట్లపై పన్ను రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ పేరిట అమ్మకం పన్ను వసూలు చేయరాదని ప్రభుత్వం నిర్ణయించింది.

అట్టి సవరణ జరిగేవరకు కమిషన్ ఏజెంట్లు అమ్మే వ్యవసాయోత్పత్తులపై పన్ను మినహాయించాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశించింది.

ప్రస్తుతం ఉత్పత్తిదారు అమ్మే వ్యవసాయోత్పత్తులపై అమ్మకం పన్ను లేదు. కాని కమిషన్ ఏజెంట్ నిర్వహించే వాటిపై మాత్రం పన్ను వసూలు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సవరణ వల్ల కమిషన్ ఏజెంటు అమ్మే వ్యవసాయోత్పత్తులపై కూడా పన్ను రద్దుఅవుతుంది.



1966 అక్టోబర్ 7 శుక్రవారం
శ్రీ వరాహవామ సంవత్సర
భాద్రపద బహుళ సప్తమి
సప్తమి : ఉ॥ 7.02 అనంతర : సా॥ 5.52
వర్జ్యం : రా॥ 5.34 నుంచి

1966 అక్టోబర్ 8 శనివారం
శ్రీ వరాహవామ సంవత్సర
భాద్రపద బహుళ అష్టమి
అష్టమి : ఉ॥ 6.05 నవమి : రా॥ 4.23
పునర్వసు : సా॥ 5.18
శేషవర్జ్యం : ఉ॥ 7.08 — వరకు
" రా॥ 12.51 నుంచి 2.22 "

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

దీనికి అంతులేదా?

మొదటగా ఏ కారణాన్ని పురస్కరించుకుని, ఎక్కడ ప్రారంభమైనా, విద్యార్థుల దౌర్జన్య చర్యలు ఉత్తర రాష్ట్రాలలో నిరాఘాటంగా సాగిపోతున్నాయి. నానాటికీ అవి తీవ్రమవుతున్నవే తప్ప ఉపశమించడం లేదు. వాటికి అంతులేదా?

ఒకచోట దేనినో దానికి అల్లరి ప్రారంభించడం, పోలీసులు జోక్యం చేసుకోవడం, దానికి నిరసనగా అక్కడేకాక, ఇతర స్థలాలలోకూడా దౌర్జన్యాలు ప్రారంభం కావడం, ఈ విధంగా గొలుసుకట్టుగా ఈ అరాజకం ప్రాకిపోతున్నది.

ప్రతిదినం వస్తున్న వార్తలను స్థూలంగా పరికిస్తే, విద్యార్థుల కోర్కెలన్నీ సహేతుకమైనవిగా, సమంజసమైనవిగా కనబడడం లేదు. ప్రిన్సిపాల్‌ను తొలగించాలనో, సిలబస్‌ను తగ్గించాలనో, మార్కులు వేయడంలో అన్యాయం జరిగిందనో, మరేవేవో కారణాలుచూపి వారు ఉద్రిక్తులై పోతున్నారు. వారి కోర్కెలలో కొన్ని సమర్థనీయమైనవి వుండవని మా తాత్పర్యంకాదు. అవి ఎట్టివైనా వాటిని సాధించడానికి ఇంత ఉద్ధత రూపంలో, దాడాపు తిరుగుబాటు చేస్తున్నంత తీవ్రస్థాయిలో ఆలజడి చేయడమే మార్గమా అని ఎవరికయినా సందేహం కలగకమానదు.

యు. పి. లో విద్యార్థి నాయకులు గెల్లా పద్ధతులలో పోరాటం సాగించాలని నిశ్చయించినట్టుకూడా ఒక వార్త తెలుపుతున్నది. ఈ పోరాటం ఎవరిపై? జాతీయ ప్రభుత్వంపైనేకదా? వారు ధ్వంసం చేస్తున్న ఆస్తిపాస్తులు ప్రభుత్వాధీనంలోనివైనా ఎవరివి? ప్రజలవేకదా?

ఒకనాడు దేశ స్వాతంత్ర్యానికై జరిగిన పోరాటంలో విద్యార్థులు సయితం వీరోచితంగా పాల్గొన్నారు. అయితే, అది పర ప్రభుత్వంపై జరిగిన పోరాటం. అంతేకాదు; శాంతియుతంగా జరిగిన పోరాటం. దానికి, నేటి తమ పోరాటానికి పోలిక లేదని విద్యార్థులు గ్రహించలేరా?

తీవ్రస్థాయిని చేపట్టిన విద్యార్థుల ఆందోళనతో ప్రభుత్వ యంత్రాంగంకూడా దాదాపు నిస్సహాయమై పోయినట్టు కనిపిస్తున్నది. శాంతి భద్రతలను కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే కావచ్చు. కాని, అంతమాత్రాన కేంద్రానికి అసలు బాధ్యతే లేకుండాపోదు. ముఖ్యంగా యు. పి. పట్టణాలలో ఇంత అలజడి చెలరేగుతున్నా, కేంద్ర నాయకులెవ్వరు అక్కడికివెళ్ళి పరిస్థితిని అదుపుచేయడానికి, విద్యార్థుల కోర్కెలను స్వయంగా పరిశీలించడానికి పూనుకోవడం లేదెందువల్లనో?

నాగ సమస్యపై చర్చలు

అజ్ఞాతవాసంలోని నాగ ప్రతినిధులతో మరొకసారి ప్రధాని ఇందిరా గాంధి చర్చలు జరుపనున్నారు. వీటికి ఈ నెల ఆఖరు వారంలో కాత్కాలికంగా తేదీలు నిర్ణయించారు.

శ్రీమతి ఇందిరా గాంధి ప్రధాని అయిన తర్వాతనే ఉన్నత స్థాయిలో విద్రోహ నాగ ప్రతినిధులతో ముఖాముఖి చర్చలు జరగడానికి మొదటిసారిగా అవకాశం కలిగింది. పది పన్నెండేళ్ళుగా కొరకరాని కొయ్యగా తయారైన ఈ సమస్య ఇంతటితోనైనా విరగడ కాగలదేమోననే ఆశాభావం ఈ చర్చలవల్ల ఏర్పడింది. ఇప్పటికి రెండుసార్లు ఢిల్లీలో ఇట్టి చర్చలు జరిగాయి. ప్రతిసారి సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగినట్టు ఉభయ పక్షాలనుంచి ప్రకటనలైతే వెలువడ్డాయిగాని, సమస్యమాత్రం ఎక్కడవేసిన గొంగళిఅక్కడే అన్నట్టు మిగిలిపోయింది.

ఈసారి చర్చలలో నైనా నాగ విద్రోహ సమస్యకు పరిష్కారం లభిస్తుందా? ఈప్రశ్నకు సమాధానం భారత ప్రభుత్వపు దౌత్య చతురత పైనేకాక, అవతలిపక్షం వైఖరిపై, వారు తీసుకువచ్చే కొత్త ప్రతిపాదనలపై కూడా ఆధారపడివుంటుంది.

నాగభూమిలో రెండేళ్ళకుపైగా కాల్పుల విరమణ అమలులోవుంది. చెదురుమదురుగా విద్రోహుల దౌర్జన్యచర్యలు జరుగుతున్నమాట నిజమేకాని, మొత్తంపై నాగభూమి ప్రశాంతంగానే వుంది. వచ్చే 15 వ తేదీ నుంచి మరి రెండు నెలలపాటు కాల్పుల విరమణను పొడిగించాలని విద్రోహ ప్రతినిధులే స్వయంగా కోరడాన్నిబట్టి ఈ ప్రశాంత పరిస్థితి కొనసాగాలనే వారుకూడా కోరుకున్నట్లు భావించవచ్చు.

తామే స్వయంగా తెచ్చిపెట్టిన నాగ సమస్యకు సైనిక పరిష్కారం లేదని, కేంద్ర ప్రభుత్వపు కనీసపు షరతులనుంచి మరొక మార్గంలేదని వారు గ్రహించారనడానికి కూడా ఇది సూచన అయితే మరింతగా సంతోషించవలసిందే. నాగభూమికి సంపూర్ణ స్వాతంత్ర్య మివ్వాలన్నది విద్రోహులు మొదటగా కోరిన కోర్కె. దీనికి ఎట్టి పరిస్థితులలోను అంగీకరించడం సాధ్యం కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగంగా వుండడానికి ఒప్పుకుంటే, నాగ ప్రజల సంస్కృతికి, ఆచార వ్యవహారాలు మొదలైనవాటికి పూర్తి రక్షణ కల్పించడానికి కేంద్రం ఇది వరకే సమ్మతించింది. ఆర్థికంగా, రాజకీయంగా, ఏ విధంగా చూసినా నాగ ప్రాంతానికి ప్రత్యేక దేశంగా మనగలిగిన స్తోమత లేదు. కీలకమైన తూర్పు సరిహద్దులో ఒక భాగం విడిపోవడానికి ఇండియా ఎన్నటికి అంగీకరించలేదు. ఈ కనీసపు సత్యాన్ని నాగ విద్రోహులు గ్రహించగలిగితే, ఢిల్లీ చర్చలు ఫలప్రదాలు కావడానికి మరెట్టి అభ్యంతరం వుండబోదు.

మంత్రులు, సుమంత్రులు

ప్రతి మంత్రి ఒక కంత్రీ అని ఒక దురభిప్రాయం ఇటీవల స్వైర విహారం చేస్తున్నది. మంత్రి అయిన ప్రతివాడికి బంధు, మిత్ర, ఆశ్రిత పక్షపాతం పక్షపాతంవలె సంక్రమిస్తుందని ఒక పుకారు షికారు చేస్తున్నది.

వీటికి కొందరు ప్రతిపక్ష నాయకులు పని కట్టుకుని మహారాజ పోషకులుగా వ్యవహరిస్తూ వుంటారనుకోండి. కాని, నిజానికి అవి రూపాయికి నూరు పైసలనిజాలు కావు. జాగ్రత్తగా వెదకాలేగాని, మంత్రులలోకూడా సుమంత్రులు దొరకకపోరు.

కాశ్మీర్ పునరావాస శాఖ మంత్రి శ్రీ త్రిలోచన్ దత్‌ను ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఈ మధ్య ఆయన కుమారులిద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి తప్పు పెద్దదేమీ కాదు. ఏదో చర్చిలో వారు అనుమతి లేకుండా ప్రవేశించారట. వారివల్ల తప్పంటే చర్య తీసుకోవలసిందిగా మంత్రి ఆదేశించారు. దానిపై అరెస్టు జరిగింది.

మంత్రు లందరూ ఇదేవిధంగా ప్రవర్తిస్తే ఎంత బాగుండును! అప్పుడు పార్లమెంటులో లోహియా, లిమాయే, ముఖర్జీ వంటి ప్రతిపక్ష నాయకులకు పెదవి విప్పే అవకాశంకూడా దక్కదు.

మంత్రులు, వారి పుత్రులు, మిత్రులు, ఆశ్రితులు అందరివంటివారేగాని దేవలోకం నుంచి దిగివచ్చినవారు కారుగదా! ప్రజలందరికీ వర్తించే చట్టాలు వారికీ వర్తిస్తాయి. మంత్రుల చుట్టాలకు వేరే చట్టాలుండవుకదా!

పెనకటికి రాజుల రోజులలోకూడా, విజయవాడ నేలిన మాధవవర్మ అజాగ్రత్తగా రథం తోలి ఒక పౌరుని మరణానికి కారకుడైన తన కుమారునికి మారణశిక్ష విధించాడట. ఆ మాధవవర్మపై దేవతలు కనకవర్షం కురిపించారట.

బంగారంపై కంట్రోలువున్న ఈ రోజులలో దేవతలకైనా ఆ పని సాధ్యం కాదుగాని, కనీసం వేమనగారైనా ఈనాడు బ్రతికివుంటే, తన పద్యాన్ని కొద్దిగా మార్చి శ్రీ త్రిలోచన్ దత్‌ను ఇలా కీర్తించేవాడేమో:

"ఉప్పు కప్పురంబు నొక్క పోలికనుండు
చూడ చూడ రుచుల జాడ వేరు
మంత్రులందు మంచి మంత్రులు వేరయా
విశ్వదాభిరామ వినుర వేమ!"

ప్రపంచ రాజకీయాలు

వివిధ దేశాల సైనికబలం — బ్రిటిష్ సంస్థ అంచనా

ఇక్కడ కొన్ని వారాలపాటు ఇండియాను గురించిన వార్తలే వినిపించవు. కాని, ఈ వారం మాత్రం రెండు ముఖ్యమైన వార్తలను ఇక్కడి పత్రికలు ప్రకటించాయి.

వీటిలో ఒకటి ఇండియా సైనికశక్తికి సంబంధించినట్టిది. లండన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటెజిక్ స్టడీస్‌వారు 1966-67 లో ప్రపంచంలోని రాజ్యాల సైనికశక్తిని గురించి అంచనా వేశారు. దీనిలో ఇండియాను ప్రపంచంలో సైనికశక్తుల రాజ్యాల వరుసక్రమంలో తొమ్మిదవదిగా పేర్కొన్నారు. విన్నటి వరకు ఇండియా సైనిక బలహీనతను గురించి చెప్పిన వారు ఇప్పుడు ఆకస్మికంగా దాని శక్తిని గురించి పేర్కొనడం నాకు ఆశ్చర్యం కలిగించింది. మిగిలిన ఎనిమిది రాజ్యాలు. అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, కెనడా, ఇటలీ.

ఈ నివేదిక ప్రకారం ఇండియా సాయుధ బలం సంఖ్య 8,73,000 పాకిస్తాన్ సంఖ్య 2,78,350. ఈ యేడాది ఇండియా సైనిక వ్యయం (అమెరికన్ డాలర్లలో) 117 కోట్లు. ఇక పాకిస్తాన్ సైనిక వ్యయం 47 కోట్ల 30 లక్షల డాలర్లు, పోతే, పాకిస్తాన్‌కు 45 వేల వలంటీరు సైనికులు కూడా వున్నారు. అయినప్పటికీ, ఇండియా, పాకిస్తాన్‌ల సైనిక బలం 3 : 1 లో వున్నది.

ఇక చైనాకు 25 లక్షల సైన్యం, 20 కోట్ల వలంటీర్లు వున్నట్టు వీరు అంచనా వేశారు. చైనాకు సైనిక వ్యయం 600 కోట్ల డాలర్లు.

అయితే, ఇందుకు ఇండియా ఆందోళన చెందవలసిన పనిలేదు. ఎందువల్లనంటే దాని రక్షణ వ్యయం ఇతర దేశాలతో పోల్చినప్పుడు జాతీయ ఉత్పత్తిలోను, కేంద్రప్రభుత్వం వ్యయంలోను చాలా తక్కువ.

ఇండియా మొత్తం జాతీయ ఉత్పత్తిలో సైనిక వ్యయం నాలుగు శాతం, కేంద్ర ప్రభుత్వ వ్యయంలో 17 శాతం కాగా, పాకిస్తాన్ అంచెలు వరుసగా మూడు శాతం, 19 శాతం అయినాయి. ఇక అమెరికాకు హెచ్చు మొత్తం ఖర్చు అవుతున్నది. ఈ అంకెలు దానికి 8 శాతం, 51 శాతంగా వున్నాయి. నిజానికి, అమెరికాకు సంబంధించిన ఈ అంకెలు సరైనవని నేను అనుకోను. ఇటీవలనే ఈ అంకె 61 శాతమని నేను ఎక్కడో చదివినట్టు జ్ఞాపకం. ఈ అంకె పెరుగుతుందా తగ్గుతుందా!

ఇక సైనిక బలంపై ఖర్చుకోసం ద్వితీయ స్థానం, అయితే సైనిక బలాలకింద అది పశ్చిమార్ధాయంలో చాలా తక్కువ ఖర్చు చేస్తున్నది. అంటే

వదమూడు శాతమే. అయితే, జాతీయ ఉత్పత్తిలో ఇండియాకంటె అధిక భాగాన్ని ఇది సైనిక బలాల కింద ఖర్చుపెడుతున్నది. అంటే 4.6 శాతం.

అలాగే జాతీయోత్పత్తిలో బ్రిటన్ 6.8 శాతం, ఫ్రాన్సు 4.8 శాతం, పశ్చిమజర్మనీ 5.7 శాతం ఖర్చు చేస్తున్నాయి. పశ్చిమజర్మనీ ప్రభుత్వ వ్యయంలో 32 శాతం సైనిక బలాలకింద ఖర్చు అవుతున్నది. అంటే ఇది అమెరికా తరువాత అధికమన్నమాట. ఇక చైనా తన మొత్తం జాతీయోత్పత్తిలో అధికభాగం—పది శాతం—సైనిక బలాల కింద ఖర్చు పెడుతున్నది. ప్రభుత్వ వ్యయంలో అది ఎంత శాతం ఖర్చుపెడుతున్నదో తెలియదు.

"ఆంధ్రజ్యోతి" పాఠకులకు అంతెందుకు విమగని నేను అనుకోను. మరి, ఈ అంకెలను చూస్తే ఏవి శాంతికాముక దేశాలో, ఏవి యుద్ధోన్మాద దేశాలో తెలుస్తున్నది.

ఇండియాలో ఆరోగ్య పరిస్థితి

ఇండియా ప్రభుత్వం తన ప్రజల ఆరోగ్యాభివృద్ధికి ఏమి చేస్తున్నదీ వివరించే ఒక వార్త ఇక్కడి పత్రికలలో ప్రచురించబడింది.

ఇక్కడ నోబెలిస్టు మెడికల్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి అయిన డాక్టర్ డేవిడ్ స్టార్క్ ముర్రే మొన్న లిబిలో ప్రవంగిస్తూ ఇటీవల ఇండియా పర్యటనలో తాను చూచిన విషయాలను గురించి పేర్కొన్నాడు. ఈ ఇంటర్వ్యూలో వృద్ధుని ప్రశ్నలన్నింటికి ఆయన సమాధానాలిచ్చాడు. ఇండియాలో ఇనుపవల్ల పరిస్థితి క్లిష్టం కాలేదా? అని అయనను ప్రశ్నించగా జరిగింది. ఇండియాలో ఇనుము లేదని, లేకపోతే ప్రజలకు పుష్టికరమైన ఆహారంలేనందువల్ల కొన్నివ్యాధులు వస్తున్నవని అయన ప్రత్యుత్తర మిచ్చాడు.

"మరి, వీధులలోని శవాల సంగతేమి?" అని ప్రశ్నకుడు అడిగాడు. అయితే, ఈ వృద్ధుడు తాను ఇండియాను ఇదివరకు సందర్శించినట్టు మాత్రం చెప్పలేదు. నేను చాలా అదృష్టవంతుడనే, ఎందువల్లనంటే, ఇండియాను సందర్శించినప్పుడు వీధులలో శవాలుగుర్తు దూదినప్పటికీ, శవాలను మాత్రం చూడలేదు.

ఈ ప్రశ్నకు కూడా డాక్టర్ ముర్రే ప్రశాంతంగా సమాధానమిచ్చాడు: "ఇక్కడ ఇంగ్లండులో మనకు కలరావస్తే, శవాలను తీసికెళ్ళడానికి పోలీసులు, అంబులెన్సులకు త్వరగా వస్తారు. కాకపోతే, ఇండియాలో వారు ఇంకా అంతకు రాలేదు. ఇండియా సమస్యలు ఒక్క వారంలోనో, ఒక్క మాసంలోనో పరిష్కారమయ్యేవి కావు.

"మరి, ఇండియాలో అనుభవజ్ఞులు, నర్సింగ్ హోంల మాటేమిటి?" అని మనవాటి అంత బాగున్నాయా?" అని వృద్ధుడు అడిగాడు. ఇండియాలో వైద్య సౌకర్యాలు అంత బాగాలేవని, అయినా వాటిని అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని డాక్టర్ ముర్రే అన్నాడు. ఇండియాలో కొన్ని అనుభవజ్ఞులు బ్రిటన్‌లోవాటి అంత బాగున్నాయని కూడా ఆయన చెప్పాడు.

ఇండియాలోని పరిస్థితులు తగుంగిని తెలుసుకునే ఇలాంటి అవకాశాలు బ్రిటిష్ ప్రజలకు అరుదుగానే కలుగవు.

దక్షిణ మధ్య రైల్వేమండలం — రైల్వే వ్యవస్థలో దాని పాత్ర

దేశంలోని రైల్వే మండలాలలో కెల్లా తొమ్మిదవది అయిన దక్షిణ మధ్య రైల్వే ప్రారంభోత్సవానికి గాంధీజయంతి ఎన్నిక చేశాము. మన దేశంలో రైల్వేవ్యవస్థపర్యాయతోను బాలిష్టత్వం. యావత్తుదేశం పురోభివృద్ధి చెందేందుకు ఈ మాదిరి రైల్వేమండల ప్రారంభం నాంది కావాలి అన్న ఉద్దేశంతో ఈ శుభప్రదమైన రోజున దీనికి ప్రారంభోత్సవం జరుపవలసిందిగా సంకల్పించాము.

మన దేశంలో రైల్వే వ్యవస్థ అతి బహుళమైనది. అనటికానాడు వృద్ధి చెందుతూ వున్నది. సాధ్యమైనంత ఎక్కువ సమర్థవంతంగా దని జరగాలంటే దపాలా వారీగా అవసరమైన మార్పులతో దానిని పునర్నిర్మించవలసి వుంటుంది. వ్యవసాయ రంగంలోను, పారిశ్రామిక రంగంలోను కూడా అమిత వేగంగా పారిస్తున్న అభివృద్ధిని పురస్కరించుకొని రైల్వే రవాణాలోను, రాకపోకలలోను ఎంతో పెరుగుదల ఏర్పడింది. దీని ఫలితంగా ఏర్పడిన బాధ్యతలను సర్వ సన్నద్ధంచేయడానికి రైల్వేలను సమర్థవంతంగా పనిచేయడానికిగాను దేశం స్వతంత్రమైనది అని లాగాయతు ఎన్నో చర్యలు తీసుకొన్నాము.

ఒక్కొక్క రైల్వే మండలానికి పని ఒత్తిడి ఏ విధంగా వుంటున్నదీ ఎప్పటికప్పుడు రైల్వే బోర్డు సమీక్షిస్తూనే వుంది పేరుపేరు రైల్వే మండలాలు. వీలైనంత సమర్థవంతంగా పని సాగించడానికి వీలుగా అయా మండలాల విస్తీర్ణంలో తగు పర్యవసానాలు చేస్తున్నది కూడా. వెనకటి తూర్పు రైల్వే మండలాన్ని 1955 ఆగస్టు 1 వ తేదీన ఇప్పటి తూర్పు, ఆగ్నేయ రైల్వే మండలాలుగాని ఏర్పరచడం జరిగింది. తరువాత 1958 జనవరి 15 వ తేదీన ఉత్తర రైల్వే మండలాన్ని ఏర్పరచి ఇప్పటి తూర్పు, తూర్పు సరిహద్దు రైల్వేలుగా రూపొందించారు. ఇందులోలాగానే అనేక విధాల ప్రయోజనం చేకూరింది.

దేశంలోని రైల్వేలన్నిటినీ కలిపి 1951-52 లో ఆరు మండలాలుగా పునర్నిర్మించినప్పుడు వెనకటి విజయ్ స్టేట్ రైల్వే, ఇంకా మరికొన్ని రైల్వేస్థానాలు, అప్పటి జి.ఐ.పి రైల్వేతో కలిసిపోయినాయి. అప్పట్నించి సెంట్రల్ రైల్వేమండలం ఏర్పరిచింది ఇదే

శ్రీ
ఎస్. కె. పాటిల్
(రైల్వే మంత్రి)

సరిగా వెనకటి ఎం. సి. ఎం. ఎం. రైల్వే, సౌత్ ఇండియన్, మైసూర్ స్టేట్ రైల్వేలతో కలిపి దక్షిణ రైల్వే మండలం ఏర్పరిచింది. అది హెచ్చు విస్తీర్ణం మూలాన కేంద్ర, దక్షిణ రైల్వే మండలాలపై పని భారం పెరగడంచేత దానిని తగ్గించ ఉద్దేశంతో ఈ కొత్త దక్షిణ మధ్య రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయాలని ఖర్చయింది. రాకపోకలద్వారా హెచ్చుగావుండే ప్రధాన రైలు మార్గాల విషయంలో కొన్ని పద్ధతులకోసాటు సెంట్రల్ రైల్వే లోని పోలాపూర్, విశాఖపట్నం డివిజన్లను, దక్షిణ రైల్వేలోని బెజవాడ, హుబ్లీ డివిజన్లను కలిపి ఈ కొత్త రైల్వే మండలాన్ని ఏర్పాటు చేశాము.

ఇలు తూర్పున బంగాళాఖాతం నుంచి అటు పశ్చిమాన అరేబియా సముద్రంవరకు వ్యాపించివున్నది ఈ కొత్త రైల్వేమండలం. బంగారు పంటలు పండించే పంట పొలాలు, రకరకాల ఖనిజాలు లభ్యమయ్యే ప్రదేశాలు, వృక్ష సంపద విస్తారంగల కొండలు ఎన్నో ఈ మండలంలో వున్నాయి. ఆంధ్రప్రదేశ్, దక్షిణ మహారాష్ట్ర, ఈ రాష్ట్రమైసూర్, గోవాలలో విస్తరించే ఆ యిదురంలో ఎటువంటి లోపమూ ఏర్పడనివ్వకుండా ఈ మండలం ఏర్పడింది. ఈ మండలంలో రైళ్ళ రాకపోకలు చెప్పుకోతగ్గంతగా వృద్ధి చెందగలవని ఆశిస్తున్నాము. పింగిరేజీ గనులలో కొత్తగా ఉత్పత్తి పెరగడంవల్ల, హోస్పేట, బళ్ళారి ప్రాంతాల నుంచి అంతకంతకు హెచ్చు ఇనుప ఖనిజం రవాణా చేయవలసి వుండడంవల్ల వాగన్లు సరఫరా ప్రాజెక్టు మీద ఎంతో వ్యయపాయ పారిశ్రామిక రంగాలలో వ్యక్తమయ్యే అభివృద్ధివల్ల ఈ రైల్వే మండలంలో రాకపోకలు పెరగవలసి వస్తుంది. ప్రధానమైన గోవా ఓడరేవు కూడా ఈ మండలంలోనే చేరుతుంది. ఈ ప్రాంతపు అవసరాలు తీర్చేందుకై పూనా-మీరాజ్ మీటర్‌గేజ్ మార్గాన్ని 18 కోట్ల రూపాయల ఖర్చుతో బ్రాడ్‌గేజ్‌గా మారుస్తున్నాము. ఈ మార్గంలో మరింత ఎక్కువ రైళ్ళ రాకపోకలకు అవకాశాన్ని కూడా కల్పించడం అవుతున్నది.

ఇప్పుడీ కొత్తమండలం క్రిందకు వచ్చే విస్తీర్ణంగాని, కొన్ని కొన్ని రైలు మార్గాలు దక్షిణ, సెంట్రల్, దక్షిణ మధ్య రైల్వే మండలాలలో చేర్పడం లేదా వదలివేయడం కాని, ప్రతివారికి సంతృప్తికరంగా లేనప్పటికీ నాకు తెలుసు. పరిపాలనా సౌలభ్యాన్ని, రైళ్ళ రాకపోకలకు వీలైనంత హెచ్చు సదుపాయాన్ని దృష్టిలో వుంచుకొని మాత్రమే ఈ పేరుపేరు మార్పులు చేయడం అయిందని మరో సారి స్పష్టంచేస్తున్నాను. ఇక్కడి మూడు రైల్వే మండలాలలోను కూడా పని వీలైనంత ఎక్కువ సమర్థవంతంగా జరిగేట్టు చూడాన్న ఉద్దేశంతోనే ఈ మూడు మండలాన్ని రూపొందించాలని తీర్మానించాము కేంద్ర ప్రాంతం సాంస్కృతికంగాను, పరిపాలనా పరంగా వివరణలోను ఎంతో సౌభాగ్యవంతమైంది. ముందుముందు అభివృద్ధికి ఎంతగానో అవకాశమున్నది. అభివృద్ధిని సాధించాలన్న ఆకాంక్ష కూడా ప్రబలంగానే వుంది. ఏతో శుభప్రదమైన రోజున అవతరిస్తూవున్న ఈ రైల్వే మండలం ఈ పనులను చక్కగా ఎదుర్కొగలదని ఆశించవచ్చు. మన దేశంలో విశాల రైల్వేలు- అని నిర్వచించవలసి వచ్చే గుణకరమైన కార్యక్రమం స్పష్టంగా నిర్వహించాలి. ఇప్పుడీ కొత్తమండలం క్రిందకు వచ్చే విస్తీర్ణంగాని, కొన్ని కొన్ని రైలు మార్గాలు దక్షిణ, సెంట్రల్, దక్షిణ మధ్య రైల్వే మండలాలలో చేర్పడం లేదా వదలివేయడం కాని, ప్రతివారికి సంతృప్తికరంగా లేనప్పటికీ నాకు తెలుసు. పరిపాలనా సౌలభ్యాన్ని, రైళ్ళ రాకపోకలకు వీలైనంత హెచ్చు సదుపాయాన్ని దృష్టిలో వుంచుకొని మాత్రమే ఈ పేరుపేరు మార్పులు చేయడం అయిందని మరో సారి స్పష్టంచేస్తున్నాను. ఇక్కడి మూడు రైల్వే మండలాలలోను కూడా పని వీలైనంత ఎక్కువ సమర్థవంతంగా జరిగేట్టు చూడాన్న ఉద్దేశంతోనే ఈ మూడు మండలాన్ని రూపొందించాలని తీర్మానించాము.

చర్చలద్వారా వియత్నాం పరిష్కారానికి ఉథాంట్ కృషి

వాషింగ్టన్, సైగాన్ విదేశాంగమంత్రులతో సమితి ప్రధాన కార్యదర్శి సంప్రతింపులు

నిస్సైనికమండలం రక్షణకు కెనడా యత్నం

న్యూయార్క్, అక్టోబర్ 6—

వియత్నాం సమస్యను సంప్రతింపులద్వారా పరిష్కరించడానికి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తన కృషిని కొనసాగిస్తున్నారని సమితి ప్రతినిధి నిన్న ఇక్కడ చెప్పారు.

ఉథాంట్ కృషికి సంబంధించిన వివరాలను తెలియజేయడానికి ఆయన నిరాకరించారు. వియత్నాం యుద్ధంతో సంబంధంగల దేశాలమధ్య సంప్రతింపులకు సమితి ప్రధాన కార్యదర్శి తన వంతుకృషిని వినియోగించాలని ఇజ్రాయిల్ విదేశాంగమంత్రి అబా ఎబిన్ నిన్న జనరల్ అసెంబ్లీ వేదిక సూచనపట్ల ఉథాంట్ భారం వెలిబుచ్చారని సమితి ప్రతినిధి చెప్పారు.

డీన్‌రస్క్‌తో ఉథాంట్ చర్చలు

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఆహ్వానంపై అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ ఆయనతో కలసి విందారగించారు.

ఈ సమావేశానికి సమితిలోని అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ కూడా హాజరైనారు.

సమావేశానికి వెళ్ళకోయే ముందు విలేకరులతో మాట్లాడుతూ, తాము రెండు అంశాలను గురించి చర్చించవలసి వున్నదని అన్నారు. జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరవుతున్న పలువురు విదేశాంగ మంత్రులతో తాంట్ చర్చలు జరుపుతున్నారు. తాంట్‌ను నిన్న దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రి కూడా కలుసుకొన్నారు.

డీన్‌రస్క్‌తో స్వర్ణసింగ్ భేటీ

ఇండియా విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌తో 60 నిమిషాలు చర్చించారు.

వీరు ప్రధానంగా వియత్నాం సమస్యను గురించి చర్చించారని, ఇండో-పాక్ సంబంధాల అభివృద్ధిని గురించి కూడా మాట్లాడినట్లు తెలుస్తున్నది.

వియత్నాంను గురించి సంభాషణలో అమెరికా వైఖరిని గురించి, అంతర్జాతీయ పర్యవేక్షక వ్యవస్థ అధ్యక్షురాలుగా ఇండియా వైఖరిని గురించి కూడా వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

కెనడా ప్రధాని పియర్సన్ ప్రకటన

ఉత్తర, దక్షిణ వియత్నాంలను వేరుచేసే నిస్సైనిక మండలంప్రతిపత్తి కాపాడడానికి వియత్నాం సమస్యకు సంబంధించిన రాష్ట్రాలతో కెనడా సంప్రతింపులు జరుపుతున్నదని కెనడా ప్రధాని పియర్సన్ నిన్న అట్టావాలో చెప్పారు.

పత్రికా గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ: తమ ప్రభుత్వానికి కెనడా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినదీ, ఆ ఉత్తర ప్రత్యుత్తరాల వివరాలను తెలియజేయడానికి ఆయన నిరాకరించారు.

జనీవా ఒప్పందాలను పర్యవేక్షించడానికి ఏర్పడిన అంతర్జాతీయ పర్యవేక్షక వ్యవస్థ ముగ్గురి సభ్యులలో కెనడా ఒకటి.

దక్షిణ వియత్నాంలోని నిస్సైనిక మండలంగుండా ఉత్తర వియత్నాం సేనలు అక్రమంగా చొచ్చుకొని రావడంతో నిస్సైనిక మండలంపై అమెరికా విమానదాడులు జరిపింది.

24, 25 తేదీలలో మనీలా శిఖరాగ్ర సభ

వియత్నాం సమస్యను గురించి చర్చించడానికి మనీలా శిఖరాగ్ర సభ అక్టోబర్ 24, 25 తేదీలలో జరుగుతుందని ఫిలిప్పీన్స్ నిన్న ప్రకటించింది.

అంతకుముందు మనీలా శిఖరాగ్రసభ 28, 29 తేదీలలో జరుగుతుందని ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి రొమెన్ ప్రకటించారు.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో జరుగుతున్న జనరల్ ఎన్నికల దృష్ట్యా ఈ శిఖరాగ్ర సభను ముందుగా జరుపుతున్నారు.

జనరల్ ఎన్నికల దృష్ట్యా 28 29 తేదీలలో శిఖరాగ్రసభను హాజరుకావడం కష్టమని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రధానులు చెప్పడంతో ఈ సమావేశాన్ని 24, 25 తేదీలలో జరుపుతున్నారు.

ఈ శిఖరాగ్రసభకు అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్, దక్షిణ కొరియా, థాయిలాండ్, ఫిలిప్పీన్సు, దక్షిణ వియత్నాం అతిథేయుడు హాజరవుతారు.

సమష్టి రక్షణవ్యవస్థ

సియోల్, అక్టోబర్ 6— మనీలాలో జరుగనున్న ఏడు రాష్ట్రాల శిఖరాగ్ర సభలో పసిఫిక్ ప్రాంతానికి సమష్టి రక్షణ వ్యవస్థను ఏర్పాటుచేయాలని దక్షిణ కొరియా ప్రతిపాదించనున్నట్లు నిన్న ఇక్కడ దౌత్య వర్గాల వారు వెల్లడించారు.

అమెరికానుంచి సైగాన్‌కు అణ్వస్త్ర సాధనాల రవాణా

వాషింగ్టన్, అక్టోబర్ 6—అణ్వస్త్రాలను ఉపయోగించగల సాధనాలను సైగాన్‌కు అమెరికా ఓడలద్వారా రవాణా చేసినట్లు నిన్న ఇక్కడ రక్షణ శాఖ ప్రకటించింది.

అందులో అణ్వస్త్రాలు వున్నదీ లేదీ చెప్పడానికి అమెరికా నైతికారికాలు నిరాకరించారు.

అమెరికా నుంచి మరినాల్గు వేల మంది సైనికులు సైగాన్ రాక

సైగాన్, అక్టోబర్ 6— వియత్నాంలో పెళ్ళ పోరాటంలో నిమగ్నమై వున్న అమెరికా, దక్షిణ వియత్నాం సేనలకు మద్దతుగా అమెరికా నుంచి మరి నాల్గువేల మంది సైనికులు నిన్న ఇక్కడకు వచ్చారు.

వీరితో దక్షిణ వియత్నాంలో అమెరికా సైనికుల సంఖ్య మూడు లక్షల 19 వేలకు పెరిగింది.

35 మంది గెరిల్లాల మృతి

సైగాన్‌కు ఉత్తరంగా మూడు వందల మైళ్ళ దూరంలో నిన్న మూడు గంటలపాటు జరిగిన భీకరపోరాటంలో 35 మంది కమ్యూనిస్టులు మరణించారు.

ఉత్తర వియత్నాం, వియత్కాంగ్ సేనలపై తీవ్రపోరాటం జరిగినదని అయన అన్నారు.

ఆరోగ్యమంత్రి రాజీనామా ఆమోదం

దక్షిణ వియత్నాం ఆరోగ్య మంత్రి డాక్టర్ గుయెన్ బాఖ రాజీనామాను ప్రధాని గుయెన్ కావోకి నిన్న ఆమోదించారు.

ఈ రాజీనామాను ఆమోదించడంతో ప్రాంతీయ తత్వాలపై మంత్రివర్గంలో ఏర్పడిన వత్తిళ్ళన్ని ప్రధానికి పరిష్కరించగలిగారని వరిశీలకులు భావిస్తున్నారు.

వియత్నాం పరదలలో 30 మంది మృతి

మెకాంగ్ డెల్టా ప్రాంతంలోని నాల్గు రాష్ట్రాలలో ఇటీవల వంతవించిన వరదల వల్ల కనీసం 30 మంది మరణించినట్లు తెలిసింది, 83 వేలకుపైగా ఇళ్ళు నీట మునిగాయని దక్షిణ వియత్నాం ప్రభుత్వవర్గాల వారు తెలియజేశారు. దక్షిణ వియత్నాంలో 16 మంది పిల్లలు.

శాంతికోసం ఆహారం బిల్లు

అమెరికా ప్రతినిధుల సభ తిరస్కృతి

వాషింగ్టన్, అక్టోబర్ 6— ఉత్తరవియత్నామ్, హ్యూబాలతో వాణిజ్యం జరుపుతున్న దేశాలకు అమెరికా వ్యవసాయోత్పత్తుల విక్రయంపై నిషేధాన్ని తొలగించాలని కోరుతూ "శాంతికోసం ఆహారం" బిల్లును అమెరికా ప్రతినిధులసభ నిన్న తిరస్కరించింది.

కమ్యూనిస్టు దేశాల విషయంలో ఎట్టి నిషేధం వున్నదో అదేవిధమైన ఆంక్షలను కమ్యూనిస్టు దేశాలతో వాణిజ్యం జరుపుతున్న దేశాలకు కూడా వర్తింపచేసే విధంగా ఈ బిల్లును సవరించాలని కోరుతూ ఈ బిల్లును తిరిగి ప్రతినిధులసభకు సెనేట్ సంఘానికి పంపారు.

ఈ తీర్మానానికి అనుకూలంగా 396 ఓట్లు వ్యతిరేకంగా 61 ఓట్లు వచ్చాయి.

ఈ నిషేధాన్ని విస్తృతం చేయడంవల్ల ఇతర దేశాలతో వ్యాపారం జరుపుతున్న ఇండియా, పాకిస్తాన్‌లు కూడా దెబ్బతినవచ్చునని అనుకొంటున్నారు.

అగ్నేయ రైల్వేలో అదనపు బుకింగ్ సౌకర్యాలు

కలకత్తా, అక్టోబరు 6— ఖరగ్‌పూర్‌స్టేషన్ వద్ద శనివారాలు, తరువాత సెలవు రోజులలో, మోరాదాబాద్, పాన్‌పూరా, పెద్దు ఇతర సబర్బన్ స్టేషన్‌లలో ఆగ్నేయ రైల్వే అదనపు బుకింగ్ సౌకర్యాలను కలుగచేస్తున్నది.

బిలాస్‌పూర్‌లో ఇటీవల జరిగిన ఖరగ్‌పూర్ రైల్వే డివిజనల్ వినియోగదారుల సలహా సంఘం సమావేశంలో ఈ విషయాన్ని డివిజనల్ సూపరింటెండెంటు ప్రకటించారు.

ఖరగ్‌పూర్‌నుంచి కాకినాడ నగరకు రెండవ శేడీనుంచి ప్రయాణీకులరైలును కొత్తగా ప్రవేశపెట్టవలసినదిగా సమావేశంలో సంతోషాన్ని వెలిబుచ్చారు.

అమెరికానుంచి సైగాన్‌కు అణ్వస్త్ర సాధనాల రవాణా

వాషింగ్టన్, అక్టోబర్ 6—అణ్వస్త్రాలను ఉపయోగించగల సాధనాలను సైగాన్‌కు అమెరికా ఓడలద్వారా రవాణా చేసినట్లు నిన్న ఇక్కడ రక్షణ శాఖ ప్రకటించింది.

అందులో అణ్వస్త్రాలు వున్నదీ లేదీ చెప్పడానికి అమెరికా నైతికారికాలు నిరాకరించారు.

అమెరికా నుంచి మరినాల్గు వేల మంది సైనికులు సైగాన్ రాక

సైగాన్, అక్టోబర్ 6— వియత్నాంలో పెళ్ళ పోరాటంలో నిమగ్నమై వున్న అమెరికా, దక్షిణ వియత్నాం సేనలకు మద్దతుగా అమెరికా నుంచి మరి నాల్గువేల మంది సైనికులు నిన్న ఇక్కడకు వచ్చారు.

వీరితో దక్షిణ వియత్నాంలో అమెరికా సైనికుల సంఖ్య మూడు లక్షల 19 వేలకు పెరిగింది.

35 మంది గెరిల్లాల మృతి

సైగాన్‌కు ఉత్తరంగా మూడు వందల మైళ్ళ దూరంలో నిన్న మూడు గంటలపాటు జరిగిన భీకరపోరాటంలో 35 మంది కమ్యూనిస్టులు మరణించారు.

ఉత్తర వియత్నాం, వియత్కాంగ్ సేనలపై తీవ్రపోరాటం జరిగినదని అయన అన్నారు.

ఆరోగ్యమంత్రి రాజీనామా ఆమోదం

దక్షిణ వియత్నాం ఆరోగ్య మంత్రి డాక్టర్ గుయెన్ బాఖ రాజీనామాను ప్రధాని గుయెన్ కావోకి నిన్న ఆమోదించారు.

ఈ రాజీనామాను ఆమోదించడంతో ప్రాంతీయ తత్వాలపై మంత్రివర్గంలో ఏర్పడిన వత్తిళ్ళన్ని ప్రధానికి పరిష్కరించగలిగారని వరిశీలకులు భావిస్తున్నారు.

వియత్నాం వరదలలో 30 మంది మృతి

మెకాంగ్ డెల్టా ప్రాంతంలోని నాల్గు రాష్ట్రాలలో ఇటీవల వంతవించిన వరదల వల్ల కనీసం 30 మంది మరణించినట్లు తెలిసింది, 83 వేలకుపైగా ఇళ్ళు నీట మునిగాయని దక్షిణ వియత్నాం ప్రభుత్వవర్గాల వారు తెలియజేశారు. దక్షిణ వియత్నాంలో 16 మంది పిల్లలు.

ప్రణాళికల నిర్వహణలో సంస్కరణలను సూచించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం నియమించిన అధ్యయన బృందంవారు మొన్న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి కలుసుకున్నారు

మావోపై తిరుగుబాటు

(2 వ పేజీ తరువాయి)

కిండర్ గార్డెన్ స్థాయిలో నిర్బంధ ఎర్రజెండా ఎగురుగా పెట్టుకొని ఆటలాడుతారు. విప్లవాత్మకమైన పాటలు గానం చేస్తారు "మావో వర్ధిల్లాలి" అని నినాదాలు చేస్తారు. సెకండరీ స్థాయిలో వర్గ సిద్ధాంతాన్ని వారికి బోధిస్తారు. విశ్వవిద్యాలయ స్థాయిలో మార్క్సిజం మారిపోస్తారు.

ఈ విధంగా కమ్యూనిస్టు సిద్ధాంతాలను మారిపోయడం విషయంలో చైనా యువతలందరూ సమముఖంగా లేనట్లుగా, అంసుకు తగు సూచనలు కనిపిస్తున్నాయి. జీవితాంతం వరకు వుండే బాధగా దీన్ని వారు భావిస్తున్నారు.

కమ్యూనిస్టు యువనాయకుడు శ్రీ వాంగ్ చియాలూ దీన్ని గురించి చర్చించాడు. "రోగులకు రోగం నయం చేయడం డాక్టర్లకు ముఖ్యమైన విషయం. రోగులకు ఎలా శస్త్రచికిత్స చేయాలో వారికితెలియాలి. మార్క్సిస్ట్, లెనినిస్ట్ సిద్ధాంతాలను కంఠస్థం చేయడం వలన, సమస్యలను పరిష్కరించడంలో అది ఏ విధంగాను వినియోగపడదు." అని అయన అన్నారు.

మావో సిద్ధాంతాలను పఠించడంలో నిజ్ఞతను కూడా అయన శంకించారు.

కమ్యూనిస్టు సిద్ధాంతాల మారిపోత కార్యక్రమానికి ఎదురౌతున్న వ్యతిరేకతను బట్టి చూచినట్లయితే, చైనాలో ఇటువంటి యువకులు చాలామంది వున్నట్లు కనిపిస్తున్నది.

ఇతర దేశాలలోని ప్రజలవలె పీకింగ్ ప్రభుత్వంలో యువతరంవారు స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పరితపించినంతవరకు చైనాలో మావోతత్వానికి భవిష్యత్తులేనట్లనే భావించవచ్చని చైనా నిపుణు పారంగతులు అంటున్నారు.

ఒరిస్సా మంత్రివర్గంలో సామరస్య సాధన యత్నం వైఫల్యం

భువనేశ్వర్, అక్టోబర్ 6—

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠికి, కొందరు మంత్రులకు మధ్య సామరస్య సాధనకు రాష్ట్ర కాంగ్రెసు నాయకులు చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు నేడిక్కడ అభిజ్ఞ వర్గాల వారు తెలియజేశాయి.

రాజీకి ప్రాతిపదికగా వడ్డీ, రవాణా శాఖను తిరిగి పాతమంత్రికి అప్పగించాలని తిరుగుబాటువర్గం సూచించినట్లు ఈ వర్గాలు వెల్లడించాయి.

కిందటి నెలలో పోర్టుఫోలియోల పునర్విభజన జరిపినప్పుడు వడ్డీ, రవాణా శాఖను ముఖ్యమంత్రి స్వాధీనం చేసుకున్నారు.

పాతమంత్రికి తిరిగి ఆ పోర్టుఫోలియోను అప్పగించడానికి ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠి గట్టిగా నిరాకరించినట్లు తెలుస్తున్నది.

నిన్న రాత్రి రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నియమించిన త్రివర్గ సంఘం కొన్ని రాజీ సూచనలు చేయగలదని అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

సెప్టెంబర్ ఒకటవ తేదీన శ్రీ కామరాజు వ్రాసిన లేఖను, సెప్టెంబరు 28వ తేదీన పత్రికా ప్రకటనను ఉపసంహరించుకోవలసిందిగా శ్రీ త్రిపాఠికి త్రివర్గ సంఘం సూచించవచ్చునని ఆ వర్గాలు ప్రకటించాయి.

కొందరు మంత్రులపై, కాంగ్రెసు పార్టీ నాయకులపై ఈ లేఖలోను, పత్రికా ప్రకటనలోను ఆరోపణలు చేసినట్లు కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీలో కొందరు సభ్యులు భావిస్తున్నారు.

శ్రీ త్రిపాఠీ తన లేఖను, పత్రికా ప్రకటనను ఉపసంహరించుకొంటే రాజీ మరిదేశవకాశాలు ఏర్పడగలవని ఈ వర్గాలు పేర్కొన్నాయి.

శ్రీ త్రిపాఠి తన లేఖను పత్రికా ప్రకటనను ఉపసంహరించుకోవడానికి విరాకరిస్తే త్రివర్గ సంఘం తన కార్యరంగాన్ని విస్తరించవలసివస్తుందని అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి.

రాష్ట్రప్రభుత్వ చతుర్థ ప్రణాళికలో మార్పులు

పెట్టుబడిని 500 కోట్లకు తగ్గించవచ్చునట

హైదరాబాద్, అక్టోబర్ 6—

ఆంధ్రప్రదేశ్ చతుర్థ ప్రణాళిక పెట్టుబడిని 700 కోట్ల నుంచి 500 కోట్లకు తగ్గించే అవకాశాలు కలవని తెలియవచ్చింది.

జాతీయ ప్రణాళికలో కోత దృష్ట్యా ఈ మార్పుచేయవలసివస్తుందని తెలుస్తున్నది.

తన స్వీయపాధన సంపత్తి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికకు 140 కోట్ల రూపాయల పెట్టుబడిని సమకూర్చుకొనగలదని అధికార వర్గాలను విదితంగా వెల్లడైనది.

కేంద్రంనుంచి 350 కోట్లు మొదలుకొని 360 కోట్ల వరకు ఆర్థిక సహాయం లభించగలదని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం తృతీయ ప్రణాళిక పెట్టుబడిగా ఆమోదించిన 305 కోట్లు మాత్రమే వుండాలని నిర్ణయించినప్పటికీ, ప్రణాళిక వ్యయాలపై మొత్తం 849 కోట్లు ఖర్చు అయింది. అందులో కేంద్ర సహాయం 218 కోట్లు.

చతుర్థప్రణాళిక సవరించిన ప్రతిపాదనలు అక్టోబర్ 11వ తేదీన రాష్ట్ర ప్రణాళికసలహా సంఘ సమావేశంలో చర్చకు రానున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం సవరణకు మొదటి కిందటి జనరల్ ఎన్నికలలో దాన్ని పార్టీ ప్రణాళికలో చేర్చినపుడు కాంగ్రెస్ నాయకులు తిరస్కరించి, అవసరం చేశారని శ్రీ నాయుడు పేర్కొన్నారు.

మహారాష్ట్ర పైమాట సరిహద్దు సమస్యపై అక్టోబర్ 15వ తేదీన పరిగెండు మైమాట శాసనసభ్యులు తమ రాజీనామాలను సమర్పించవలసివస్తుందని బెల్గాం వార్త.

భూమిశిస్తు రద్దుసూచన

తమిళనాడు కాంగ్రెసు కమిటీ తీర్మానం

సాహసోపేతమైనదని శ్రీ తిమ్మారెడ్డి వ్యాఖ్య

స్వతంత్రపార్టీకి విజయమని శ్రీనాయుడు ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 6—

భూమిశిస్తును రద్దుచేయాలన్న తమిళనాడు కాంగ్రెసు కమిటీ తీర్మానం "సాహసోపేతమైన నిర్ణయమ"ని నిన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి వ్యాఖ్యానించారు.

శ్రీ తిమ్మారెడ్డి ఇక్కడొక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తమిళనాడు కాంగ్రెసు కమిటీని అభినందించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, శ్రీ టి. టి. కృష్ణమాచారి పాల్గొన్న సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసికొనడం గమనార్హమైన విషయమని ఆయన అన్నారు.

అది కాంగ్రెసు కార్యక్రమంలో స్థానాన్ని పొందగలదని విశ్వసిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

శ్రీ టి. ప్రకాశంపంతులు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అందరూ ఇదే విధమైన చర్య తీసికున్నారని, అప్పుడు పది రూపాయలు అంతకంటేలోపు గాగల భూమిశిస్తును రద్దు చేయడానికి శ్రీ ప్రకాశం నిశ్చయించారని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

తమిళనాడు కాంగ్రెసు కమిటీ తీర్మానం చేసిన తర్వాత ఈ విషయాన్ని తగు సమయం వచ్చినప్పుడు ప్రదేశ్ కాంగ్రెసు ముందు పెట్టాలని కొందరు వి. వి. సభ్యులు తనకు సూచించినట్లు కూడా శ్రీ తిమ్మారెడ్డి వెల్లడించారు.

స్వతంత్రపార్టీ నాయకునివ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ వి.రామగోపాలనాయుడు (ఎం.ఎల్.ఏ.) నేడొక ప్రకటనచేస్తూ, భూమిశిస్తును రద్దుచేయాలని సిఫారసు చేస్తూ తమిళనాడు కాంగ్రెసుకమిటి తీర్మానించడంవల్ల స్వతంత్ర పార్టీ ఆర్థిక కార్యక్రమానికి విజయం లభించిందని ఉద్ఘాటించారు.

స్వతంత్ర పార్టీ మొట్టమొదట ఈ ప్రతిపాదనను ప్రజలముందు పెట్టి, అటుపిమ్మట జనరల్ ఎన్నికలలో దాన్ని పార్టీ ప్రణాళికలో చేర్చినపుడు కాంగ్రెస్ నాయకులు తిరస్కరించి, అవహేళ్యం చేశారని శ్రీ నాయుడు పేర్కొన్నారు.

మైసూరు హైకోర్టు ప్యాస్‌చేసిన విద్యార్థి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, అక్టోబరు 6— పరీక్ష తప్పిన పైలట్ బి. ఇ. విద్యార్థి ఉత్తీర్ణుడు చేయవలసిన మైసూరు విశ్వవిద్యాలయానికి మైసూరు హైకోర్టు మొన్న ఆదేశించింది.

గోవిందరాజ్ అనే విద్యార్థి హోవన్ ఇంజనీరింగ్ కాలేజీలో పైలట్ ఎలక్ట్రికల్ బి. ఇ. పరీక్షకు కూర్చున్నప్పుడు ఎలెక్ట్రికల్ డ్రాయింగ్ పేపర్లో రెండు స్కెచ్‌లు ఇవ్వవలసినది ఒక్క స్కెచ్ మాత్రమే వ్రాసి పత్రంతోపాటు ఇచ్చారని, రెండవ స్కెచ్‌ను కూడా ఇచ్చివుంటే ఆ పేపర్లో తనకు 28 శాతం మార్కులు వచ్చివుండేవని. పాస్ మార్కులు 35 శాతం తప్పక వచ్చేవని విద్యార్థి వాదన.

ఈ విద్యార్థికి మొత్తం 1,500 మార్కులకు 895 మార్కులొచ్చాయి. ఎలెక్ట్రికల్ డ్రాయింగ్ పేపర్లో మాత్రం 28 శాతం వచ్చాయి, 35 శాతం రావాలి.

తనకు రావలసిన గ్రేస్ మార్కులను కూడా సరిగా అన్వయించేసి ఇవ్వలేదని అతని తరపున వాదించాడు.

గ్రేస్ మార్కులను ఇవ్వడంలో బోర్డు మార్కులను ఒక పద్ధతిగా తీసుకోవాలని, అప్పుడే విద్యార్థికి గ్రేస్ మార్కుల సౌకర్యం దొరకగలదని హైకోర్టు అభిప్రాయపడినది. పద్ధతుల మార్కులవల్లనే బోర్డు అయినదని దావాని పరిగణనకు తీసుకోవాలని హైకోర్టు నిర్ణయించినది.

విద్యార్థి ఉత్తీర్ణుడయినట్టు తీర్మానించారు

ఒరిస్సా ప్రభుత్వం ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ ప్రహ్లాద్ పట్నాయక్ అక్టోబర్ అయిదవ తేదీన అసెంబ్లీలో మాట్లాడుతూ దాదాపు 7.88 కోట్ల మేరకు వ్యయకోతను చర్యలు తీసికొనడానికి నిశ్చయించినట్టు తెలియజేశారు.

కరవు పనులకు రు. 175 లక్షలు

మైసూరుకు కేంద్రం గ్రాంటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బళ్ళారి, అక్టోబర్ 6— మైసూరు రాష్ట్రంలోని కరవు ప్రాంతాలలో సహాయక చర్యలను కొనసాగించడానికి కోటి 75 లక్షల రూపాయల గ్రాంటును కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినది.

25 లక్షల రూపాయలను అప్పుగా కూడా ఇచ్చినది.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే ఈ విషయం మొన్న బెంగళూరులో ఎత్తిన విలేకరులకు తెలియచేశారు.

సైనిక, నౌకాదళాల రిక్రూట్‌మెంటు

గుంటూరు, అక్టోబరు 6 — ప్రాంతీయ సైన్యం, నౌకాదళాలకు ఈ క్రింది ప్రాంతాల వద్ద ఆయా తేదీలలో అభ్యర్థులను రిక్రూట్ చేసుకొంటారు:

20 వ తేదీన మచిలీపట్నం మునిసిపల్ ట్రావెలర్స్ బంగళా, 21 న గుడివాడ పి. డబ్ల్యు. డి. ఇన్‌స్పెక్షన్ బంగళా, 22 న కైకలూరు పి. డబ్ల్యు. డి. ఇన్‌స్పెక్షన్ బంగళా, 23 న విజయవాడ ఎంప్లాయిమెంట్ ఆఫీసు వద్ద రిక్రూట్‌మెంటు జరుగుతుంది.

గుంటూరు, అక్టోబరు 6— గుంటూరు పట్టణం జనసంఘం శాఖ కార్యదర్శి శ్రీ కొల్లి నర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఇటీవల ఇక్కడ సమావేశమయారు. గుంతకల్లు, వాల్తేరు, గూడూరు డివిజన్‌లను దక్షిణ మధ్య రైల్వేమండలంలో కలపవలసినదిగా ఈ సమావేశంలో తీర్మానిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీయతులు వనమా పూర్ణచంద్రరావు, కోట వెంకటేశ్వర్లు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ పొట్టి రామచంద్రరావు మద్దతు సమర్పణం చేశారు.

షిమోగా కౌన్సిలర్‌చే ఎజెండా చించివేత

బళ్ళారి, అక్టోబరు 6— మొన్న జరిగిన షిమోగా మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్, నిన్నటి కౌన్సిలర్ శ్రీ యూసఫ్‌ఖాన్ రెవిన్యూను పరిగా సమాలు చేయడంలేదని, కౌన్సిల్ పరిపాలన అవకతవకలతో నిండివున్నదని ఆరోపిస్తూ, అందువల్ల ఎజెండాను చించివేస్తున్నానని చెప్పి, సమావేశంలో దానిని చించివేశారు.

Orissa News

One-rupee ticket yields Rs. 1.20 lakhs

From Our Bhubaneswar Office

JUNE 27.—How many of those who casually invest a rupee or two in a lottery really look forward to winning a prize? When there is a windfall, it is extremely difficult for one to take one's great good fortune without a grain of excitement, if not bewilderment. This is especially so if a one-rupee ticket yields the staggering sum of Rs 1.20 lakhs, which, in spite of devaluation, remains a big sum of money indeed.

Yet Ranjit Logen, a humble plantation worker from the Dibrugarh area of Assam, to whom went the first prize in the last draw of the K. C. Charities, Berhampur, Ganjam, appears to have taken his extraordinary luck in his stride.

Logen, an adivasi from Ranchi, who has made Assam his home, is no day-dreamer. All he thinks of doing with his money is to buy land so that his wife and children can live in security. He also modestly says that he would like to give his children the best available education, which he himself was denied

Logen came all the way to Bhubaneswar to receive the prize money from the promoter of the K. C. Charities, Dr. S. S. Madan, and to hand over a part of his big win—Rs. 5,000—to the Chief Minister of Orissa, Mr. Sadasiba Tripathy, for the relief of the drought-stricken people of Orissa, many of whom, like him, are adivasis.

Mr. Tripathy advised Logen to invest his fortune at least for a year in a fixed deposit bank account. The remaining sum of Rs. 12,000 out of the prize amount of Rs. 1.20 lakhs went to the distributor from whom Logen had bought his lucky ticket.

Subscription Per Ticket Re 1/-
NEXT DRAW
31-12-1966
Write to :- Hon. Secretary,
K. C. Charities Fund Lottery, Berhampur (Gm)
Orissa.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

(శ్రీ పి. హనుమంతరావు, (పాతపట్టాభిపురం, గుంటూరు) అద్దెకు బుక్ చేయబడు, మరియు జిల్లాలో పబ్ ఏజంట్లను నియమించుటకు గుంటూరుజిల్లాకు మా ఏజంటు అని మరల నేను ప్రకటించుచున్నాను.

(సం) డిషేన్.

నోటీసు

సర్వరావుపేట మునిసిపాలిటీ

1920 వ సంవత్సరపు మదరాసు టౌన్ ప్లానింగు రూలు 38 ప్రకారం ది 31-10-1966 వ తేదీ సాయంత్రం 2 గంటలకు సర్వరావుపేట మునిసిపల్ హయ్యర్ సెకండరీ స్కూలులో పట్టణ పట్టణాభివృద్ధి స్కీములను గురించిన విషయములు చర్చించబడును. సమక్ష వదరు స్కీము హద్దులలో భూములు, యిండ్లు వగైరా అస్తులు వున్నవారందరును ప్రత్యేకమైన నోటీసు అందినవూ అందకపోయినవూ పైన పేర్కొనబడిన ప్రకారం జరుగబోవు సమావేశమునకు హాజరుకావలసినదిగా కోరడమైనది.

సెక్రటరీ అండ్ సెటిల్ ఆఫీసరు.

ఆగ్రాలో ఉద్ధృతంగా విద్యార్థుల అల్లర్లు

రైల్వే, పోలీసు స్టేషన్‌లపైన, పోస్టుఆఫీసులపైన ప్రదర్శకుల దాడి

బాష్పవాయు ప్రయోగం, లాఠీచార్జీలలో 30 మందికి గాయాలు; 60 మంది అరెస్టు

ఆగ్రా, అక్టోబరు 6—

ఉత్తర ప్రదేశ్‌లో పోలీసు అత్యాచారాలపట్ల నిరసనగా ఆందోళన జరుపుతున్న విద్యార్థులు దౌర్జన్య చర్యలకు దిగడంతో ఆ గుంపులను అదుపులో వుంచడానికై పోలీసులు నేడు పెక్కుసార్లు లాఠీచార్జీలు చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం జరిగింది.

ఈ ఉదయం విద్యార్థులు సెంట్రల్ రైల్వేకు చెందిన రాజా-కీ-మండీ రైలు స్టేషన్‌పై దాడిచేశారు.

వారు ఈ రైలు స్టేషన్ కిటికీలు గాజు తలుపులు బద్దలుకొట్టారు. సిగ్నల్స్‌కు, కంట్రోలు రూములకు కూడా నష్టం కలిగించారు. రైలు పట్టాలపై కూడా రైళ్ళ రాకపోకలకు వీలులేకుండా అవరోధాలు కల్పించారు.

ఢిల్లీ, ఆగ్రాల మధ్య నడిచే తాజ్ ఎక్స్‌ప్రెస్‌కు తీవ్రనష్టం వంటలించినట్లు తెలుస్తున్నది. ఒక ఫైర్‌మన్‌కు గణనీయ ప్రయాణికులకు గాయాలు తగిలాయి.

విద్యార్థులు పోలీసు స్టేషన్‌లపై కూడా దాడిజరిపారు. పులట్టి పోస్టు ఆఫీసును ధ్వంసం చేశారు.

ఒక నిటి బస్సుకు నిప్పు అంటించారు. మిక్కుడ్డిపాలను కాళ్ళపం చేయడమేగాక దారిన పోయే కార్లపైన, బస్సులపైన రాళ్ళు వర్షం కురిపించారు.

హరిపర్‌దాస్‌లో కోపోద్రిక్తులైన విద్యార్థులు ఒక పోలీసు స్టేషన్ కాంపౌండు గోడను పడగొట్టి లోపలవున్న పోలీసులపై రాళ్ళు రువ్వారు.

నేడు ఆగ్రాలో జరిగిన లాఠీ చార్జీలలో 30 మంది విద్యార్థులు గాయపడ్డారు.

విద్యార్థులు రాళ్ళు రువ్వినందున ఒక సీనియర్ పోలీసు సూపరింటెండెంటుతోసహా 21 మంది పోలీసులకు గాయాలు తగిలినట్లు పోలీసు వర్గాలవారు తెలిపారు.

ఈ ఆందోళనల సందర్భంగా యింత వరకు సుమారు 60 మందిని అరెస్టుచేశారు.

కాలేజీల మూసివేత

ముందు జాగ్రత్త చర్యగా జిల్లాలోని డిగ్రీ కాలేజీలన్నింటిని 5, 6 తేదీలలో మూసివేయవలసిందిగా ఆగ్రా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ గత రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

లక్నో మెయిల్ నిలిపివేత

లక్నో మెయిల్‌ను విద్యార్థులు అయిదు గంటల పాటు నిలిపి వేశారు. నగరంలోని నీటి డిపాను కూడా ధ్వంసం చేశారు.

సాయంత్రం విద్యార్థులు హోరీహుట్ వద్ద సమావేశమై ఇటుకరాళ్ళతో కొంతమంది పోలీసు అధికారులను గాయపరచారు. అప్పుడు పోలీసులు గత్యంతరంలేక విద్యార్థులపై కాల్పులు జరిపారు.

నగరంలో 144 సెక్షన్‌ను ప్రవేశపెట్టారు. విశేషం ఉత్తర్వు నిరవధికంగా అమలు జరుపబడుతుంది.

నగరంలోని విద్యా సంస్థలనుకూడా నిరవధికంగా మూసివేశారు. ఆగ్రా రేంజి డివ్యూటీ పోలీసుఇన్‌స్పెక్టర్ జనరల్ నేడు మధురీ బయలుదేరి వెళ్ళారు.

విద్యార్థుల ఆందోళన కారణాల పరిశీలనకు కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6—దేశంలో తీవ్ర స్థాయిని అందుకున్న విద్యార్థుల ఆందోళన గురించి నేడిక్కడ జరిగిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కూలంకషంగా చర్చించింది.

ఈ సమస్యను గురించి వివరంగా పరిశీలించడానికి వైస్ ఛాన్సలర్లు, విద్యావేత్తలతో ఒక చిన్న సంఘాన్ని ఏర్పరచాలని సమావేశంలో నిర్ణయించారు.

వైస్ ఛాన్సలర్లు, విద్యావేత్తలతో ఏర్పరచబడిన సంఘం 16, 17 తేదీలలో సమావేశం కానున్నది.

మధుర కాల్పులలో ఇద్దరి మృతి

తొమ్మిది మందికి గాయాలు

ఆగ్రా, అక్టోబర్ 6— మధుర వద్ద హోరీహుట్‌లో విద్యార్థి ప్రదర్శకులపై నేటి సాయంత్రం పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మృతిచెందారని, మరి తొమ్మిది మందికి గాయాలు తగిలాయని నేడిక్కడకు అందిన అధికార వార్తలద్వారా తెలుస్తున్నది.

జిల్లా మేజిస్ట్రేట్, సిటీ మేజిస్ట్రేట్ పోలీసు సూపరింటెండెంట్‌లపై విద్యార్థులు రాళ్లు రువ్వడం ప్రారంభించగా పోలీసులు గత్యంతరంలేక కాల్పులు సాగించారు.

తొలుత విద్యార్థులు భరత్‌పూర్ పోలీసు స్టేషన్‌కు, బాఘ్ బహదూర్ పోలీసుస్టేషన్‌కు నిప్పు పెట్టారు.

లోకసభ శీతాకాల సమావేశం

నవంబరు 1 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 — లోకసభ శీతాకాల సమావేశం నవంబర్ ఒకటి నుంచి డిసెంబర్ రెండవతేదీవరకు జరగుతుంది.

ప్రయివేటు సభ్యుల బిల్లులు, తీర్మానాలు మున్నగు అధికార వ్యవహారాలకు అయిదు రోజుల కాలాన్ని కేటాయించారు.

అధికార బిల్లులను ఆమోదించడానికి సమావేశంలో ఎక్కువకాలం వినియోగపడుతుంది. పేటెంట్ చట్టం సవరణతో సహా ఆరు సవరించబడిన బిల్లులను వచ్చే సమావేశంలో ఆమోదించని పక్షంలో, వాటిని ఆమోదించడానికి వున్న గడువు తీరిపోతుంది.

క్షయవ్యాధి నిర్మూలన నిధి సేకరణకు ప్రుద్దేశించిన సీళ్ళ అమ్మకానికి ఢిల్లీలో మొన్న ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రసంగిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి

వియత్నాం నిస్సైనిక మండలంలో అమెరికా దాడుల నిలుపుదల

— వైట్‌హౌస్ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 6—

వియత్నాం నిస్సైనిక మండలంలోని పశ్చిమ రంగంలో అమెరికా విమానాల దాడులను నిలిపివేయవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసినట్టు వైట్‌హౌస్ ప్రకటించింది.

ఈ తర్కమును విమానదాడుల పూర్తి నిలుపుదలగా అభివర్ణించడానికి వైట్‌హౌస్ అధికార ప్రతినిధి డాక్టర్ బిల్ మోయర్స్ నిరాకరించాడు.

ప్రస్తుతం విమానదాడుల నిలుపుదల, శాంతిని నెలకొల్పడానికి ఉత్తర వియత్నాంకు ఇచ్చిన మరొక అవకాశమా అని ప్రశ్నించగా పూర్వా పరాలు పరిశీలించకుండా నేనేలా చెప్పగలను? హానోయ్‌కూడా శాంతిని అభిలషిస్తున్నట్టు సూచనప్రాయంగా తెలిస్తే సంతోషిస్తాము." అని డాక్టర్ మోయర్స్ సమాధానమిచ్చారు.

అయితే వియత్నాం వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనాలని తాను అభిలషిస్తున్నట్టు హానోయ్ నుంచి సూచనప్రాయంగానైనా ఎట్టిసమాచారం అందలేదని డాక్టర్ మోయర్స్ చెప్పారు.

వియత్నాం నిస్సైనిక మండలంలో విమానాల దాడి తాత్కాలికమైనదా లేక శాశ్వతమైనదా అన్న విషయానికి సమాధానం చెప్పడానికి డాక్టర్ మోయర్స్ నిరాకరించాడు.

ఢిల్లీలో స్వామి రామేశ్వరానంద్ అరెస్టు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6—ప్రధాని నివాస గృహముండు గోవధ నిషేధం ప్రదర్శనకు నాయకత్వం వహించిన పార్లమెంటు సభ్యుడు స్వామి రామేశ్వరానంద్‌ను నిన్న రాత్రి అరెస్టుచేశారు.

113 మంది సాధువులు ఇద్దరు పిల్లలు ప్రదర్శనలో పాల్గొన్నారు.

గోవధ నిషేధానికి మొత్తం దేశంనుంచి వచ్చిన సాధువులు, బృందాలు బృందాలుగా అరెస్టు అవుతున్నారు.

ఎలెక్షన్ కమిషనర్లు

ఎన్నికలముందు బదిలీ చేయరాదని రాష్ట్రాలకు సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6— ఫిబ్రవరి 19వ తేదీన దేశమంతటా ప్రారంభం కానున్న వచ్చే సాధారణ ఎన్నికల పోలింగ్ ముగిసే వరకు ఎలెక్షన్ కమిషనర్లను వారి స్థానాల నుంచి బదిలీ చేయరాదని రాష్ట్ర ప్రభుత్వాలను ఎలెక్షన్ కమిషన్ కోరినట్టు తెలుస్తున్నది.

ఎలెక్షన్ కమిషనర్లు ప్రతి రాష్ట్రానికి ఒక్కొక్కరు వుంటారు. సాధారణంగా వీరు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు వర్గానికి చెందినవారు. వీరంతా చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ పర్యవేక్షణక్రింద పని చేస్తారు.

వివిధ రాష్ట్రాలలో బ్యాలట్ పెట్టెలను కూడా సెంట్రల్ ఎలెక్షన్ కమిషన్ సంపాదించింది. ఓటింగ్ సమయంలో వాటిని అక్రమంగా తెరవడానికి వీలులేకుండా చేసే నిమిత్తం ఈ బ్యాలట్ పెట్టెలను పరీక్ష చేయడం జరుగుతున్నది.

క్రిందటి సాధారణ ఎన్నికలకు దేశంలో మొత్తం 2 33 091 పోలింగ్ స్టేషన్లను ఏర్పరచడం జరిగింది, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోను అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక బ్యాలెట్ పెట్టె, పార్లమెంటరీ నియోజక వర్గానికి మరొక బ్యాలట్ పెట్టె సమకూర్చబడి వుంటుంది. (యు. ఎన్. ఐ.)

ఒరిస్సా అసెంబ్లీలో ప్రతిపక్షాల వాకౌట్

మంత్రివర్గ సంక్షోభంపై చర్చను అనుమతి లభించనందుకు నిరసన

భువనేశ్వర్, అక్టోబర్ 6—ఒరిస్సా మంత్రివర్గంలో గత నెలలో ఏర్పడిన సంక్షోభంపై చర్చ జరపాలన్న వాయిదా తీర్మానాలకు స్పీకర్ శ్రీ లింగరాజ్ పాణిగ్రాహి అనుమతి ఇవ్వనందుకు నిరసనగా నేడు రాష్ట్ర శాసన సభనుంచి ఒకేఒక ఇండిపెండెంటు సభ్యుడుతప్ప మిగతా ప్రతిపక్షసభ్యులంతా వాకౌట్ చేశారు.

ఏ మంత్రి అయినా తన రాజీనామాను గవర్నర్‌కు అందజేస్తే తప్ప అది రాజీనామా కాదనీ, ఒరిస్సా మంత్రులు తమ రాజీనామాలను పార్టీ నాయకులకు సమర్పించి పార్టీ వ్యవహారం కావచ్చునని స్పీకర్ చెప్పాడు.

ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని సభ్యులు ప్రతిపక్ష సభ్యులు స్పీకర్‌ను కోరారు.

కాని స్పీకర్ అతి శాంతంగా అనుమతించలేదు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సింగ్‌దేవ్ మాట్లాడుతూ మంత్రులంతా ఒకేసారి రాజీనామాలను ముఖ్యమంత్రికి సమర్పించడం ద్వారా సమ్మె చేయడంలో వారం రోజులపాటు పరిపాలనాధ్వంసం స్తంభించిపోయిందన్నాడు.

ఇది యదివరకెన్నడు జరగని సంఘటన అని, అంతువల్ల చర్చ జరగాలని అయన అన్నాడు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ సీలమణి రౌత్రాయ్ సమాధానమిస్తూ ఇదంతా పార్టీ అంతరంగిక వ్యవహారమన్నాడు.

తర్వాత ప్రతిపక్షంవారు వాకౌట్ చేసి కొద్దిసేపు తర్వాత తిరిగి సభలో ప్రవేశించారు

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రతిభా విశేషాలు

పాలకొల్లు సభలో ప్రశంస

పాలకొల్లు, అక్టోబర్ 6—కానసభ్యుడు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తికి నిన్న ఇక్కడ సన్మానం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

తొలుత కేంద్ర ఆరోగ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి, రాష్ట్రమంత్రి శ్రీ టి. వి. రామారావు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గార్లను పూర్ణ కుంభాలతో ఊరేగించారు. ఈ సందర్భంగా వెలువరించిన సావెనీరును మంత్రి శ్రీ టి. వి. రామారావు ఆవిష్కరించారు.

ఆహ్వాన సంఘం తరపున కార్యదర్శి శ్రీ బొండాడ వెంకట్రాజుగుప్తా మంత్రులకు స్వాగతవచనాన్ని సమర్పించారు.

పాలకొల్లులోని పెద్దపంస్థలవారు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తికి నూతన వస్త్రాలను బహూకరించారు. పాలకొల్లు కళా పరిషత్ శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తికి బంగారు పుష్పాలను, మిత్ర బృందం వారు పవరత్నాలను సమర్పించారు.

పాలకొల్లు మునిసిపల్ కౌన్సిల్, పాలకొల్లు వాణిజ్య మండలి, భీమవరం లయన్స్ క్లబ్, నర్సాపురం విద్యోదయ, పాలకొల్లు మహిళా మండలి, పాలకొల్లు పట్టణ పంచాయతీ సంఘం, రేటు పేయర్ల సంఘం, ఆంధ్ర లిట్రేస్ గిల్డ్, వర్తక సంఘం, పాలకొల్లు న్యాగరాయి ఉత్సవ కమిటీ, కల్చరల్ అసోసియేషన్, రైస్ మిల్లర్ల సంఘాలు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తికి సన్మాన పత్రాలు సమర్పించాయి.

శ్రీయుతులు పి. హెచ్. వి. సి. మూర్తిరాజు, పరకాల శేషావతారం, బోళ్ళ వెంకటసుబ్బారావు డాక్టర్ పి. పి. గోపాలం దాట్ల బలరామరాజు, ఎ. రాజలింగయ్య, సి. హెచ్. వెంకటనారాయణరావు కె. వి. ఎస్. ఎస్. కంఠుప్రసాద్, చేబ్రోలు సుబ్బారావు ప్రభృతులు సన్మాన సభలో ప్రసంగించారు.

శ్రీయుతులు కందమూరి సుబ్బారావు, అల్లు రామలింగయ్య, రాజారాం నాగన్న, పి. సూర్యనారాయణ ప్రభృతులకు సూతన వస్త్రాలు బహూకరించబడినాయి.

ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సభలో ప్రసంగిస్తూ, శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి సేవానిరతిని ప్రశంసించారు. పాలకొల్లు ప్రజలు నాణ్యగులకల రూపాయలను సమకూర్చే పక్షంలో పాలకొల్లుకు పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్‌ను మంజూరుచేయగలమని ముఖ్యమంత్రి బాగ్దానంచేశారు.

'అన్నిదేశాలతో స్నేహం ఇండియా అభిమతం'

ఖట్మండూ పౌర సన్మాన సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విశదీకరణ

ఖట్మండూ, అక్టోబర్ 6—

ఇండియా అన్నిదేశాలతోను శాంతియుతమైన సంబంధాల నేర్పరచుకొనాలని వాంఛిస్తున్నదని, కాని ఏ దేశమైనా ఇండియాపై తన ఆధిపత్యాన్ని చెలాయించాలని ప్రయత్నిస్తే దానిని ప్రతిఘటించగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో స్పష్టంచేశారు.

సుమారు పదివేల మందికి పైగా ప్రజలు ఈ సభకు హాజరయ్యారు.

అన్ని దేశాల ప్రభుత్వం పైన స్వాతంత్ర్యం పైన ఇండియాకు పూర్తి విశ్వాసం కలదని, ఇతర దేశాలపై తన ఆధిపత్యాన్ని చెలాయించాలని ఇండియా వాంఛించడం లేదని శ్రీమతి గాంధి అన్నారు.

ఖట్మండూ సిటీ పంచాయత్ తమకు జరిపిన సన్మానసభలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరా గాంధి పైవిధంగా అన్నారు.

రత్నా పార్కు బహిరంగ స్థలంలో ప్రధాని ఇందిరకు సన్మానం జరుపబడింది. వేలాది ప్రజలు ఈ సభకు హాజరయ్యారు.

ఇండియా, నేపాల్ దేశాలు శాంతియుత సహజీవనం, శాంతియుత సహకారంపైన విశ్వాసం కలిగివున్నాయని, అయితే ఈ విధానాలను కొన్ని దేశాలు విశ్వసించడం లేదని అన్నారు.

నేపాల్ అభివృద్ధి ప్రణాళికలపై ఇండియాకు ప్రత్యేక శ్రద్ధ కలదని, నేపాల్ అభివృద్ధికి ఇండియా శాయశక్తులా తోడ్పడగలదని ప్రధాని ఇందిరా గాంధి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

కంచుతో చేసిన ఖడ్గమృగం విగ్రహాన్ని, నిర్మాణ ఎంట్రాయిబిరీ చేసిన నేపాల్ కాలువను ప్రధాని ఇందిరా గాంధికి బహూకరించారు.

ఖట్మండూ సిటీ పంచాయత్ చైర్మన్ శ్రీ రాణాబీరసింగ్ తమ స్వాగతవచనంలో, ఇండియా, నేపాల్ దేశాల మధ్య స్నేహసంబంధాలు మరింతగా పెంపొందగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ప్రధాని ఇందిరా గాంధి నేపాల్ పర్యటన ఇరుదేశాల మధ్య స్నేహ సంబంధాలను దృఢతరం చేయగలదని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచ శాంతికి ప్రధాన ప్రతిబంధకాలు

విజయవాడ సభలో శ్రీ గోవిందరెడ్డి వివరణ

విజయవాడ, అక్టోబర్6— ప్రపంచంలో శాంతి కావాలని అన్ని దేశాలు కోరుకుంటున్నాయని, ప్రపంచ శాంతికై కృషి చేస్తున్న వారికి నోబెల్, లెనిన్ శాంతి బహుమతులు అందిస్తున్నాయని, అయినా అశాంతి కావచ్చున్నదని, ఈ విధానానికి కారణాలను నిర్ణయించి చెప్పడం కష్టమైనా, వాటిని వరిశీలించాలని నేడిక్కడ జరిగిన సభలో రాష్ట్ర సభ్యుడు శ్రీ ముల్లంగి గోవిందరెడ్డి ప్రసంగిస్తూ అన్నారు.

ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలి విజయవాడ శాఖ ఆధ్వర్యాన నేటి సాయంత్రం జరిగినసభకు రాష్ట్రసభ్యుడు,"ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు ఉపన్యాసకుని పరిచయం చేస్తూ రాజ్యసభలో ఇద్దరు యం. గోవిందరెడ్డిగార్లు వున్నారని, ఒకరు ముల్కా గోవిందరెడ్డి కాగా, రెండవవారు సభలో ప్రసంగించబోతున్న ముల్లంగి గోవిందరెడ్డిగారని, మొదటివారు ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు కాగా, రెండవవారు కాంగ్రెసు వారులని వివరించారు. శ్రీ ముల్లంగి గోవిందరెడ్డిగారు విస్వార్థ ప్రజాసేవకులని, స్వేచ్ఛాప్రియులని, నిర్భయంగా మాట్లాడగలరని, 1962సంవత్సరంనుంచి నేటివరకు రాజ్యసభ సభ్యులుగా వుంటున్నారని, వారిని ప్రతిపక్షంవారుకూడా గౌరవిస్తారని పేర్కొన్నారు.

శ్రీ గోవిందరెడ్డి తమ ఉపన్యాసం కొనసాగిస్తూ, సిద్ధాంత విభేదాలే ప్రపంచ శాంతికి ప్రతిబంధకంగా నిలుస్తున్నట్లు చెప్పలేమని అన్నారు. నేటి ప్రాచ్య, పాశ్చాత్య కూటాల మధ్య సిద్ధాంత విభేదాలున్నమాట నిజమే కావచ్చుగాని, ఆ కూటాలకు చెందిన రాజ్యాల మధ్యకూడా కొన్ని సిద్ధాంత విభేదాలు కానవస్తున్న సంగతిని మనం గమనించాలని ఆయన పేర్కొన్నారు. ఉదాహరణకు, ప్రాచ్య కూటానికి చెందిన రష్యా, చైనాల మధ్య ప్రస్తుతం ఎన్నో తీవ్ర వైరుధ్యాలు కలవన్నారు. ఇదే విధంగా పాశ్చాత్య కూటానికి చెందిన ఫ్రాన్సు, అమెరికాతో అనేక విషయాలలో విభేదిస్తున్నదని, అది (ఫ్రాన్సు) అంతకంతకు చైనాతో పన్నిహితత్వాన్ని పెంచుకొంటున్నట్టు తోస్తున్నదని అన్నారు.

దేశ విస్తరణకాంక్ష వల్లనే ఈ అశాంతి కలుగుతున్నదా అని ఆలోచించినా, అలా జరుగుతున్నట్టు తమపించడం లేదని ఆయన పేర్కొన్నారు.

వలస దేశాలు వుండడం అనేది ఈ రోజులలో ఒక గౌరవంగా చెల్లడం లేదు, పైగా అది మాతృదేశానికి లాభదాయకంగా కాక, నష్టకరంగా పరిణమిస్తున్నదని అన్నారు.

తర్వాత శ్రీ గోవిందరెడ్డిగారు వివిధ దేశాల వైఖరులను, విధానాలను ఖండిస్తే చేసి, ప్రపంచ శాంతికి ప్రస్తుతం చైనా కారణంగా ఎక్కువ ప్రమాదం కానవస్తున్నట్టు హెచ్చరించారు.

చైనా ప్రపంచంలో తన ప్రాబల్యాన్ని పెంచుకొనడానికి ప్రయత్నం చేస్తున్నదని, జనాభా పెరుగుదల తనకు కల్పిస్తున్న సమస్యల పరిష్కారానికై అన్య ప్రాంతాలపై కన్నువేస్తున్నదని అన్నారు.

భారతదేశ పరిస్థితులను గురించి ప్రస్తావిస్తూ, నేపాల్ దేశానికి మనతో స్నేహం వున్నా, దానిపై చైనాప్రభావం ఎక్కువగా వుండగలదని చెప్పారు. బర్మాకూడా అదే పరిస్థితిలో వున్నదని, శ్రీమతి బండారునాయకే ప్రధానిగావుంటే సింహళ కూడా చైనావైపే మొగ్గుచూపి వుండేదని అన్నారు.

చైనా ప్రాబల్యాకాంక్ష ప్రపంచానికి ప్రమాదకరంగా వున్నదని, దీని అభివృద్ధికి దారిచూపిన రష్యానే అది నవాల్ చేస్తున్నదనికూడా శ్రీ గోవిందరెడ్డిగారు పేర్కొన్నారు.

శ్రీ పాటిబండ్ల సుందరరావు వందన సమర్పణం చేశారు.

ఎస్. టి. టి.ల జీతాల సమస్యలను పరిశీలించడానికి త్వరలోనే ఒక కమిషనును ఏర్పాటుచేయాలని మైసూరు ప్రభుత్వం నిశ్చయించినట్టు బెంగుళూరు వార్త.

ఆహార సమస్య:

"ప్రస్తుత దుస్థితికి దూరదృష్టి లోపమే కారణం" - శ్రీ ఎ. సి. విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నెల్లూరు, అక్టోబర్ 6—

వ్యవసాయోత్పత్తులకు అధిక ప్రాధాన్య మివ్వాలన్న ప్రభుత్వ విధానం నినాదంగానే మిగిలిపోయినదని, తగిన సాధన సంపత్తి లేనందువల్ల ఈ విషయంలో లక్ష్యాలను చేరుకొనలేక పోయామని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

వ్యవసాయోత్పత్తుల పెరుగుదలకు వివేకవంతమైన, ఆదరణ సాధ్యమైన ప్లానింగ్ లేదని తాను అభిప్రాయపడుతున్నానని, రైతులకు రసాయనపు ఎరువుల సరఫరా కొరత ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నదని అయన అన్నారు.

సకాలంలో ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపించివున్న పక్షంలో ప్రస్తుత ఆహార సంక్షోభం ఏర్పడివుండేది కాదని తాను అభిప్రాయపడుతున్నట్టు శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

నెల్లూరుజిల్లా వ్యవసాయశాఖాధికారి కార్యాలయంలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ వ్యవసాయోత్పత్తులను పంటల పోటీ పథకంద్వారా నిర్ణయించడాలనుని అయన అన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం, రైతులకు తగిన సాధన సంపత్తిని అందజేయడంలో లోపమే తక్కువ రాబడికి కారణమని అయన అన్నారు.

ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలను విస్తృతంగా ప్రచారమిచ్చాలని అయన వ్యవసాయ విస్తరణ శాఖోద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ఆహారోత్పత్తికి మంచి నేల, నాణ్యమైన విత్తనాలు కూడా అవసరమని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. స్థానికావసరాలను తీర్చడానికి ప్రతి గ్రామంలోను నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేయడంపై వ్యవసాయ విస్తరణ శాఖోద్యోగులు శ్రద్ధ వహించాలని శ్రీ సుబ్బారెడ్డి ఉద్బోధించాడు. నాణ్యమైన విత్తనాల ఉత్పత్తికి ప్రభుత్వ భూములను వినియోగించుకొనవచ్చునని కూడా అయన సూచించాడు. అన్ని గ్రామాలలోను భూపరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం గురించి వచ్చే జరపాలని అయన కోరాడు.

నెల్లూరు వ్యవసాయ శాఖోద్యోగి శ్రీ బి. నరసింహమూర్తి తొలుత మంత్రికి స్వాగతం చెబుతూ, ఈ ఏడాది రెండవపంట కాలంలో జిల్లాలో 7100 ఎకరాలలో ఎక్కువ దిగుబడి నిచ్చే వంగడాలను వేయడానికి వ్యవసాయ శాఖకార్యక్రమాన్ని రూపొందించినట్టుతెలియచేశారు. మూడు వందల ఎకరాలలో నాణ్యమైన విత్తనాల ఉత్పత్తికి కార్యక్రమాన్ని రూపొందించినట్టు కూడా అయన చెప్పారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ ఎ. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

గ్వాలియర్‌లో అరెస్టులు

గ్వాలియర్, అక్టోబర్ 6--- గ్వాలియర్ ప్రజల సంయుక్త పోరాట సంఘం కన్వీనరు శ్రీ ఆనంద్ విహారి మిశ్రాను, మరి ఏడుగురు ప్రముఖులను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 151 వ సెక్షన్‌కింద నేడు అరెస్టు చేశారు.

పట్టణంలో ఏర్పడిన విపత్తులు జారీ చేసిన ఉత్తర్వును ధిక్కరించినందుకు వారిపై ఈ చర్య తీసికొన్నారు.

అరెస్టు అయిన వారిలో సంయుక్త సోషలిస్టు పార్టీకి చెందిన శ్రీ జె. ఎ. మలింద్, హిందూ మహాసభకు చెందిన శ్రీ గులాబ్ చంద్ బన్సాల్ ప్రభృతులు వున్నారు.

సామరస్యం ద్వారా సమస్యా పరిష్కారం

ఇండియా, నేపాల్ ప్రధానుల అంగీకారం

ఖట్మండూ, అక్టోబర్ 6—

ఇండియా, నేపాల్‌లమధ్య సామరస్యంద్వారా పరిష్కారం కానటువంటి సమస్యలేవీ లేవని ఉభయదేశాల ప్రధానులు అంగీకరించారు.

నేపాల్ ప్రధాని సూర్యబహదూర్ థాపాతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ రెండు దేశాల వాణిజ్య, ఆర్థిక సమస్యలను గురించి చర్చలు జరిపారు.

ఇండియాకు సంబంధించినంత వరకు వాణిజ్య, సరకుల రవాణా ఒప్పందాన్ని పూర్తిగా అమలు జరపగలదని శ్రీ థాపాకు ప్రధాని ఇందిర హామీనిచ్చినట్టు తెలుస్తున్నది.

దీనికి సంబంధించిన వివరాలను ఇండియా అధికార ప్రతినిధివర్గం ఖట్మండూ వచ్చినప్పుడు చర్చిస్తారు.

రెండు దేశాలమధ్య అనాదిగాగల స్నేహ సంబంధాలను గురించి వారు నొక్కిచెబుతూ ఇవి మరింత పటిష్ఠం కావాలన్న అభిలాషను వ్యక్తం చేశారు.

సంప్రదింపులు ముగిసిన తర్వాత ప్రతినిధి వర్గం వద్దుడు పత్రికలవారితో మాట్లాడుతూ ఉభయదేశాల మధ్య చర్చలు ఓర్మోహమాటంగాను, ఫలప్రదంగాను జరిగినవని అన్నారు.

శ్రీ థాపాను కలుసుకొనడానికి ముందు శ్రీమతి ఇందిరాగాంధి మృతవీరుల స్మారక చిహ్నంపై పుష్పగుచ్ఛం వుంచారు.

నేపాల్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ నాగేంద్ర ప్రసాద్ రిజాల్, హోం, పంచాయత్‌శాఖ మంత్రి శ్రీ వేదానంద ఝా కూడా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు.

రాజమహేంద్ర, ప్రధాని సూర్య బహదూర్ థాపాలతో శ్రీమతి గాంధి అంతర్జాతీయ పరిస్థితి, ముఖ్యంగా ఆగ్నేయాసియా, వియత్నాంలను గురించి చర్చించినట్టు తెలుస్తున్నది. వియత్నాంలో శాంతికి తాను చేసిన ప్రతిపాదనలను శ్రీమతి గాంధి వివరించారు.

ఢిల్లీకి జరగనున్న అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా, ఇండియా అధినేతల సమావేశం జరిపే రాజ్యాల సమావేశం కాదనీ మిత్రుల సమావేశమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ థాపాకు వివరించినట్టు తెలుస్తున్నది.

ఆహార రంగంలో స్వయంసమృద్ధి

చతుర్థ ప్రణాళికలో సాధ్యమని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 5—

చతుర్థ ప్రణాళికా కాలంలో ఇండియా ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించగలదని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ పేర్కొన్నారు.

హోం సైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటుచేసిన వార్షిక సభలో ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా అన్నారు.

వ్యవసాయంలో సైన్సు, టెక్నాలజీ పద్ధతులను ఉపయోగిస్తేనే తప్ప వ్యవసాయోత్పత్తిని సాధించడం సులభం కాదని అయన పేర్కొన్నారు.

వ్యవసాయదారులలో అజ్ఞానం, మూఢనమ్మకం ప్రబలివున్నప్పటికి సాగుబడిలో ఆధునిక పద్ధతులు అవలంబించడానికి రైతులు ఎక్కువగా ఆసక్తిచూపుతున్నారని అన్నారు.

ఆహారంకొరత పెద్ద సమస్య అయినదని, పున్నభూమి దాలా పరిమితం అవడంవల్ల ప్రస్తుతం ఉత్పత్తిమీద పరిమితులు అవడంతోనే ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి కృషిచేయాలని అయన చెప్పారు.

శ్రీ నందాకు విద్యార్థి కాంగ్రెసు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు తరపున ఒక ప్రతినిధి వర్గం నేడు కేంద్రహోంమంత్రి శ్రీ నందాను కలుసుకొని విద్యార్థులసమస్యలను పరిశీలించడానికి ప్రత్యేకంగా ఒక బ్యూరోను ఏర్పాటు చేయాలని సూచించింది.

ఇటీవల ఆందోళనలో అరెస్టయినవిద్యార్థులందరిని విడిచిపెట్టాలని, వారిపై కేసులను ఉపసంహరించాలని దీని వల్ల రాష్ట్రాలలో శాం

ధాన్యంధర

పెరుగుదల సాధనకు ఆంధ్ర యత్నాలు

పాలకొల్లులో ముఖ్యమంత్రి వెల్లడి

పాలకొల్లు, అక్టోబర్ 6— ముద్రాసులో జరగనున్న దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ధాన్యం ధరలను పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి విన్న ఇక్కడ తెలియజేశారు.

ఇక్కడ సహకార వందదార ఫ్యాక్టరీలో జరిగిన సమావేశంలో శ్రీ కె. విజయసారథి సింహరాజు ప్రదర్శించిన మెమొరాండంకు సమాధానమిస్తూ, చెరకు ధరను పెంచాలన్న విజ్ఞప్తి గురించి ప్రస్తావించి, ధర ఇప్పటికే అంతర్జాతీయ ధరకంటె హెచ్చుగా వున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ కె. కంతుప్రసాద్ మెమొరాండం చదివారు.

పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ టి. వి. రావు తదితరులు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఫ్యాక్టరీ నిర్వహణలో కార్మిక భాగస్వామ్యాన్ని కోరుతూ ఫ్యాక్టరీ ఉద్యోగుల యూనియన్ ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని అందజేసింది.

చిత్రకళా ప్రదర్శనం

తన్వత ముఖ్యమంత్రి బాలల చిత్రకళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రదర్శనాన్ని ఆంధ్ర ఆర్ట్స్ గిల్డు వారు ఏర్పాటు చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి పరకల అధ్యక్షత వహించారు. గిల్డు అధ్యక్షురాలు శ్రీమతి బి. కరుణారావు పలికలను స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ ఎ. జగన్మోహన్ విశేషిక సమర్పించారు.

శ్రీ రాపులు బహుమతులను పంచిపెట్టారు. శ్రీ బి. వి. నరసింహారావు వందన సమర్పణం చేశారు.

వృద్ధాప్యపు పెన్షన్‌లు

ఇక్కడికి సుమారు ఆయిదు మైళ్ళ దూరంలో వున్న యలమంచిలి గ్రామంలో జరిగిన కార్మికుల సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, ఎంత ఆర్థికం పరిస్థితి సవరించినప్పటికీ వృద్ధాప్యపు పెన్షన్ స్కీమును ప్రభుత్వం తప్పక కొనసాగిందగలదని హామీ నిచ్చారు.

గ్రామ చెరువుకట్టల ఆక్రమణదారులకు పట్టాలు జారీచేసే సమస్య గురించి మాట్లాడుతూ, కొంగింపును విచారించి పట్టాల జారీ చేయడానికి చర్యలు తీసికొనగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ ఏ. శేషావతారం (ఎం.ఎల్.ఎ) సభకు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి తాడేపల్లిగూడెం రాక

తాడేపల్లిగూడెం, అక్టోబరు 6— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడికి రాగా స్వాగతం చెప్పి, పుష్పమాలాలంకృతుని చేశారు.

ఆయన తర్వాత పాలకొల్లు వెళ్ళారు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్ష పదవికి కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయం విషయమై తీవ్ర సమాలోచనలు సాగుతున్నాయి.

ఈ పదవికి పోటీ విషయంలో పెక్కుమంది అభ్యర్థుల పేర్లు వినవస్తున్నాయి. వారిలో ఉదయభాస్కరుడు చెందిన శ్రీ పిడపర్తి వెంకటరావు, శ్రీ వీరమల్ల నేని వెంకటనారాయణ, శ్రీ చెంగోడి హరిబాబు వున్నారు.

అక్షుళ్ళ బియ్యం ధర తగ్గింపులు పికెటింగ్

130 కమ్యూనిస్టు సత్యాగ్రహుల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 6 — పట్టణ అతివాద కమ్యూనిస్టు నాయకులు, కామన పట్టుబడి శ్రీ తమ్మిన పోతరాజు, మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకులు, శ్రీ కొట్రగడ్డ రాజగోపాలరావు నేటి ఉదయం పబ్లిక్ పికెటింగ్‌ను కఠినతరం అక్కుళ్ళ బియ్యం 69 పైసలకు అమ్మించాలని కోరారు.

ఈనెల ఎనిమిదవ తేదీనుండి జరుగనున్న ఆహార సంఘంలో ఈ విషయం అరిచిస్తామని చెప్పి" ఉద్యమాన్ని విరమించవలసినదిగా నాయకులతో చెప్పారు.

ధర తగ్గింపు విషయం తేలేవరకు ఈఉద్యమం కొనసాగగలదని, ఉభయపార్టీల నాయకులు సబ్ కలెక్టరుకు తెలియజేశారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన 130 మంది సత్యాగ్రహులు పికెటింగ్ చేశారు. ఈ సత్యాగ్రహంలో బస్టాండు, గవర్నర్‌పేట, చుట్టుగుంట, దుర్గా అగ్రహారం, కస్తూరిబాయిపేటలకు చెందినవారు పాల్గొన్నారు.

నేడు సత్యాగ్రహులు, కలెక్టర్ ఆఫీసు గోడలదాటి ఆవరణలోకి ప్రవేశించారు.

పికెటింగ్ నడిచిన 130 మంది శ్రీ పురపుల సత్యాగ్రహులను పోలీసు అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.

నేడు జరిగిన సత్యాగ్రహంలో కొంత ఉద్రిక్తత వ్యక్తమయింది.

వర్తకుల శేయ[illegible]కై వా[illegible]

నిర్వహణకు పొన్నూరులో నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, అక్టోబరు 6— మొన్న ఇక్కడి క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అయిదవ వార్షికోత్సవం శ్రీ కన్నకావరి పేశ్వరి అన్నవారి సత్రంలో జరిగినది. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ చంద్రపాటి వెంకటేశ్వర్లు. ఉపాధ్యక్షులు: శ్రీ వనమా సత్యనారాయణ. కార్యదర్శి: శ్రీ జాలాది వెంకటరత్నం. ఉపకార్యదర్శి: శ్రీ వంచమర్తి సుబ్రహ్మణ్యం. కోశాధికారి: శ్రీ సన్. వీరరాఘవులు. సభ్యులు: శ్రీ రాచపూడి వెంకట్రావు, శ్రీ కొమ్మూరి వీరభద్రయ్య.

సాయంత్రం శ్రీ కొత్తమాను కృష్ణారావు అధ్యక్షతన సమావేశం జరిగినది.

శ్రీ తాళ్లూరి కోటేశ్వరరావు గుప్త తమ్మవరం గ్రామంలో వర్తకుల సౌకర్యదాయకాలను గురించి తెలుసుకోవడానికి వారపత్రికను నిర్వహించవలసిన అవసరం ఎంతైనా కలదని, దానికి త్వరలోనే వెలువరించగలమని తెలియజేశారు.

నిరుద్యోగులు

పొన్నూరు, అక్టోబర్ 6 — మొన్న పొన్నూరు, చిరుతోట గ్రామాల ప్యాసింజర్ సేవలకి, జనరల్ మర్చంట్సు అసోసియేషన్ మరల నూతనంగా నిర్వరయకొన్నారు. ఈకింది వారిని కార్యవర్గం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ మల్లంపల్లి వజ్రబాబు, కార్యదర్శి: శ్రీ వనమా శ్రీరామమూర్తి. సభ్యులు: శ్రీయుతులు అద్దేపల్లి తుకారాం, పదవల రామచంద్రరావు, గుడివాడ సూర్యనారాయణ.

116 బస్తాల ఎరువుల జప్తు

తాడేపల్లిగూడెం, అక్టోబరు 6 — వల్లభర్ల బ్రాంచ్ పెర్టిలైజర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ దీప్రభాకరరావు నవంబర్‌పాలెంలో డాక్టర్ మార్కెటింగు కోవం ఉద్దేశించబడిన 116 బస్తాల ఎరువులను స్వాధీనం చేసుకున్నారు

భీమవరంలో శ్రీమతి పోడూరి లక్ష్మీనరసమ్మ కాలధర్మం

భీమవరం, అక్టోబర్ 6— వృద్ధకాంగ్రెసువాది, విద్యాదేవత శ్రీ పోడూరి శోగయ్య భార్య శ్రీమతి వెంకట లక్ష్మీనరసమ్మ తమ 68 వ యేట గత నెల 20 వ తేదీన కాలధర్మం చెందారు. ఈమెకు భర్త, అయిదుగురు కుమారులు, పాతికమంది మనుమలు వున్నారు.

శ్రీమతి లక్ష్మీనరసమ్మ అన్నప్రదాత, పంచు సంస్కర్త.

విస్సన్నపేట సమితి ఇంజనీరింగ్ సూపర్‌వైజరు మృతి

బందరు, అక్టోబర్ 6 — కృష్ణాజిల్లా విస్సన్నపేట పంచాయతీ సమితి ఇంజనీరింగ్ సూపర్‌వైజరు శ్రీ పి. నీలకంఠరాజు గత నెల 22వ తేదీన బ్యాట్రాయిపాలెంనుంచి డ్యూటీలో తిరిగి వస్తుండగా హృద్రోగంవల్ల హఠాత్తుగా మరణించారు. ఆయన వయసు 36 సంవత్సరాలు. భార్య, నలుగురు పిల్లలు వున్నారు.

డాక్టర్ దక్షిణామూర్తి మృతికి సంతాపం

బందరు, అక్టోబర్ 6— స్థానిక హిందు కళాశాల పాలకవర్గం అధ్యక్షులు, విజయవాడ మునిసిపాలిటీ మాజీ చెయిర్మన్ శ్రీ బంధ్యాల దక్షిణామూర్తి మృతి చెందిన కారణంగా ఇక్కడి హిందు కళాశాల హయ్యర్ సెకండరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి అధ్యక్షతన సంతాప సభ జరిగినది. పాఠశాలను మూసివేశారు

విజయవాడ

విజయవాడ, అక్టోబరు 6 — డాక్టర్ బంధ్యాల దక్షిణామూర్తి మృతికి ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ తన సంతాపాన్ని డాక్టర్ గారి కుటుంబానికి తెలియజేసింది. సభకు శ్రీ కవిరాజమోహన్ అధ్యక్షత వహించారు. డాక్టరు కె. వి. ఎస్. శాస్త్రులు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యదర్శి శ్రీ ఎ. గోవిందరాజులు సంతాప తీర్మానం చదివారు.

శ్రీ జొన్నాదుల రామారావు మృతికి సానుతాపం

మంగళగిరి, అక్టోబరు 6— ప్రసిద్ధ మాస్టర్ వీవర్ శ్రీ జొన్నాదుల రామారావు మృతికి సానుతాపం సూచకంగా ఒకటవ తేదీన ఇక్కడ సినిమా హాళ్ళతో సహా అన్ని దుకాణాలను మూసివేశారు. స్థానిక మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, పట్టణ వర్తకుల సంఘం, బట్టు హరిబాబు ఆర్ట్ సెంటర్‌లో సంతాపసభలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ తాడిశెట్టి శ్రీకంఠం ఒక సంతాప ప్రకటన చేశారు. శ్రీ కొండూరి సీతారామయ్య కాంగ్రెసు జండాను ప్రదక్షిణంచారు. పాతటౌన్ లో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రీ కొల్లూరి సాంబమూర్తి గాంధీ విగ్రహంవద్ద జండా ప్రతిష్ఠా సభ చేశారు. మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బిద్దాబత్తిని శుర్యయ్య ఆహూతులకు స్వాగతం చేశారు.

పెదకూరపాడు

పత్రికాలోకి తాలూకా పెదకూరపాడు హరిజనవాడలో నెహ్రూ స్మారక గ్రంథాలయం వద్ద గ్రంథాలయం స్థాపకులు శ్రీ తురకా జోసఫ్ అధ్యక్షతన గాంధీ జయంత్యుత్సవం జరిగినది. ఉదయం శ్రీ మన్నవ వెంకట్రావు జాతీయపతాకం ఎగురవేశారు. శ్రీ ఏ తిరువతయ్య అధ్యక్షతన సభ జరిగినది. శ్రీ దేవకోటి సుబ్బారావు వందన సమర్పణంతో సభముగిసినది.

మంగళగిరి

స్థానిక "లర్న్ సెంటర్"లో గాంధీ జయంత్యుత్సవం జరిగినది. సమావేశానికి శ్రీ ఎం. వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు డి. కోటారామయ్య, పున్నావ కోటేశ్వరరావు గుప్త, బట్టు హరిబాబు, బి. ఎస్. నాగభూషణం, తదితరులు ప్రసంగించారు. శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి జన్మదినోత్సవం కూడ ఇక్కడ జరిగినది. సమావేశానికి శ్రీ బట్టు హరిబాబు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. కె. వి. గుప్త ఎం. వీరాంజనేయులు, బి. ఎస్. నాగభూషణం, బట్టు నాగభూషణం తదితరులు ప్రసంగించారు. శ్రీ డి. వీ. రామయ్య వందన సమర్పణంచేశారు.

నరసరావుపేట

పట్టణంలో పంచోట్ల జండాలు ఎగురవేశారు. స్థానిక హరిజనవాడలో జెండా పూరేగింపులు జరిగి ఏడుచోట్ల జండా ప్రతిష్ఠాపనలు జరిపారు. కళాశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ శ్రీ ఇరింద్ర రంగనాయకులు అధ్యక్షతన సభ జరిగినది, క్రిస్టియన్ కాలేజిలో కైస్తవ కాంగ్రెసు కార్యకర్తల అధ్యర్యాన బహిరంగ సభ జరిగినది.

మంటాడ

కృష్ణాజిల్లా మంటాడలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళారి వెంకట కృష్ణారావు నాయుడు అధ్యక్షతన సమావేశం జరిగినది. శ్రీయుతులు గరికపాటి కృష్ణారావు పురి శ్రీరంగారావు, కళారి రామచంద్రరావు, పురి వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. శ్రీ పెదుగు పాండురంగారావు వందన సమర్పణం చేశారు.

పార్వతీపురం

శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం శ్రీ గాంధీ సత్రంలో శ్రీ పోతుల గున్నయ్య నీరసం అన్నదానం నిమిత్తం రు. 53 ఇచ్చారు. 120 మంది నీరసులకు అన్నదానం జరిపారు. కార్యక్రమాన్ని శ్రీయుతులు బెలగాం లక్ష్మీనారాయణ, పరిపురం వెంకటరమణ, పిలుపు స్వామిబాబు మరి కొంతమంది కార్యకర్తలు నిర్వహించారు.

కర్నూలు

పట్టణ కాంగ్రెసు అధ్యర్యాన ప్రెసిడెంటు పాలాది నారాయణ అధ్యక్షతన ఇక్కడ గాంధీ జయంతి జరిగినది. శ్రీయుతులు ఉప్పెల్లి గిడ్డయ్య, దొరణాల వెంకటరత్నం, అబ్దుల్ గఫూర్, ఎం. రామకృష్ణారెడ్డి, ఎం. హుస్సేనప్ప, వై. వి. సుబ్బన్నాయుడు, పి. జి. సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. పాఠశాలలో గాంధీ పాడుగులోని గాంధీజీ విగ్రహానికి పూజలు జరిగాయి. శ్రీ ఎం. వీ. సుధాకర్ జండాను ఎగురవేశారు.

తెనాలి

డాక్టరు వెంపటి సూర్యనారాయణ అధ్యక్షతన నడుస్తున్న స్థానిక సర్వోదయ పాత్ర కార్యాలయంలో గాంధీ జయంతి ఉత్సవం జరిగినది. సర్వోదయం కార్యకర్తలు, శ్రీ కృష్ణాకుమ్మ అనుసరణ కార్యకర్తలు, విద్యుజ్జనులు, సర్వోదయ అభిమానులు పాల్గొన్నారు. ఉదయం ప్రార్థన, ఇందిర సూత్రయజ్ఞంతో కార్యక్రమం ప్రారంభమైనది. సర్వోదయ కార్యాలయ లో శ్రీ వేలంతం శ్రీలక్ష్మీదేవి కర్మ జాతీయపతాకను ఆవిష్కరించారు. స్థానిక హైస్కూళ్ళు, కాలేజీల విద్యార్థిని విద్యార్థులకు "గాంధీజీ జీవిత విశేషాలు", "గీతాసందేశం" అనే వివిధ యాంలలో వక్తృత్వంపోటీ జరిగినది. వి.ఎస్ ఆర్ కాలేజి విద్యార్థి మాదల వెంకటేశ్వరరావు సర్వోదయ హిందీ విద్యాలయం విద్యార్థిని కళ్యాణపు స్వర్ణాలక్ష్మి ప్రథమ బహుమతులు అందుకున్నారు. రాట్నం, తకిలీ పోటీలలో 35 మంది పాల్గొన్నారు. రాట్నంలో వి. ఎస్. ఆర్. కాలేజి విద్యార్థి వి హెచ్. కాశ్యరావు, హైస్కూలు విద్యార్థిని ఉప్పల పుష్పావతి ప్రథమ బహుమతి అందుకున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అఖండ యజ్ఞం సమాప్తమైనది.

సాయంత్రం హిందీ మహావిద్యాలయం ప్రధానాచార్యులు శ్రీ బోయపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. పట్టణం ప్రముఖులు గాంధీ సిద్ధాంతాలను ఉపన్యసించారు. శ్రీమతి కొల్లా తాయారమ్మ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు వితరణ చేశారు. శ్రీ తెల్లాపుల వెంకటేశ్వరగుప్త హరిజన కాలనీలో జరిపారు. ఉచిత సంగీతకార్యక్రమం జరిగినది. శ్రీ చర్ల జనార్దనస్వామి వందన సమర్పణతో చేశారు.

నెహ్రూ చిల్డ్రన్స్ లైబ్రరీ-కం-క్రీడా మేనన్ సెంటర్ ఈ జయంతి ఉత్సవం శ్రీ విశ్వనాథ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తి స్వాగతం పలికారు. కేంద్రంలోని బాలబాలికలు, ఇతర ప్రముఖులు ప్రసంగించారు. శ్రీ గాదిరాజు సుబ్బారావు వందన సమర్పణం చేశారు. బాలబాలికలకు మిఠాయి పంచడంతో కార్యక్రమం ముగిసినది.

మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యర్యాన గాంధి జిన్ పాక్టరీలో ఉత్సవం జరిపారు. గాంధి శిలా విగ్రహానికి పూలమాలలతో అలంకరించారు. శ్రీ కోటగిరి వీరయ్య అధ్యక్షతన సభ జరిగినది. పిల్లలకు మిఠాయిలు పంచారు.

రంగంపేట

ఇక్కడ జరిగిన గాంధిజయంతి సభకు సమితిప్రెసిడెంట్ శ్రీ పుంజవల్లి వీరవెంకట లక్ష్మీపతిరావు అధ్యక్షత వహించారు. గాంధీ మహాత్ముని దివ్యస్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ సమితి మేనేజరు శ్రీ తేళ్ల రామచంద్రరావు సమాజార విస్తరణాదికారి శ్రీ విజయమూరి కృష్ణమూర్తి. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ వాలిన అచ్యుతరామయ్య ముఖ్యసేవక జమారి సూర్యప్రసాదు వివిధ ప్రభృతులు ప్రసంగించారు. ప్రారంభంలో సంగంపేట సర్పంచ్ శ్రీ పుంజవల్లి సూర్యారావు గాంధీకి శిలా విగ్రహానికి పుష్పమాలలు వేసి, ఇక్కడ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పినయాశ్రమం

గాంధీ జయంతి ఉత్సవాలు కాపూరులో "సత్యసంకేతం" వద్ద శ్రీ దద్దనాలందరి స్వామి అధ్యర్యాన జరిగాయి. శ్రీ కన్నెగంటి సూర్యనారాయణమూర్తి వాచకం గావించారు. శ్రీ గోపాలరావు బృందమువారు రామదాసు కావించారు. శ్రీ తుమ్మల బసవయ్య దర్గాంబ, కల్లూరు తులసమ్మ హరిజనపూజ కల్పారు. అన్నప్రదానం జరిగింది.

ఏలూరు

గాంధీనగర్ మునిసిపల్ హైస్కూలు విద్యార్థిసంఘంవారు గాంధిజయంతిఉత్సవం సముచితరీతిన జరిపారు. జాతీయ పతాకను పట్టిన గోదావరి జిల్లా గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ జి. మల్లికార్జునరావు ఆవిష్కరించారు. శ్రీయుతులు పి. సత్యనారాయణ, ఎ. శ్రీనివాసరావు, పి. శ్రీరామమూర్తి, వి. గాంధి, కె. చంద్రదరరావు, డి. అమరనాథ్ ప్రసంగించారు. విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ పి. పురుషోత్తమరావు వందనసమర్పణంతో, జాతీయగీతాలాపనతో కార్యక్రమం జయప్రదంగా ముగిసినది.

కప్తాన్ పాలెం

గాంధిజీ జన్మదినోత్సవం సందర్భంగా కప్తాన్‌పాలెంలో చల్లపల్లి మండలి కాంగ్రెసు అధ్యక్షుడు అధ్యర్యాన జ్యోతి సత్యులు శ్రీ కాటేపల్లి పూర్ణచంద్రశర్మ జండా ప్రతిష్ఠాపన జరిపారు. పల్లెపాలెం ఉపాధ్యాయులు శ్రీ మండలి వెంకటస్వామారావు గ్రామ కాంగ్రెసు కార్యకర్త శ్రీ రేపాటి వెంకట్రావు ఉపన్యసించారు. శ్రీ పెదిలంపాలెం శ్రీరాములు ఇంటివద్ద శేషేటివిందు జరిగినది. బాలబాలికలకు మిఠాయిలు పంచారు.

"మట్టినుంచి మానవులను మలచిన మహనీయుడు"



హైదరాబాద్‌లో దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి శతజయంత్యుత్సవాల ప్రారంభోత్సవం సూచకంగా జ్యోతిని వెలిగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

రాష్ట్రంలో పెక్కుచోట్ల జాతిపిత జయంతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబర్ 6— ఖాదీ కమిషన్ నిబంధనల చరఖా జయంతిని జరిపారు. అఖండ సూత్రయజ్ఞంతో కార్యక్రమం ప్రారంభమైనది. సామూహిక సూత్రయజ్ఞంలో ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంలో క్రీడలు, వక్తృత్వం, సూదులపడకలలో పోటీలను నిర్వహించారు. సాయంత్రం ఖాదీ కమిషన్ సంచాలక్ శ్రీ జి. శివరామమూర్తి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో చరఖా జయంతి విశిష్టతను గురించి వక్తలు ఆవిష్కరించారు. డాక్టర్ గోపాలస్వామి ప్రసంగించారు. నిమ్మట విచిత్ర వేషధారణ, ఏకపాత్రాభినయం పోటీలలో నిర్బంధి పాల్గొన్నారు. శ్రీ భాస్కరరావు వందన సమర్పణం, శ్రీ సుందరరావు మంగళగీతంతో కార్యక్రమం ముగిసినది.

విజయనగరం

స్థానిక గాంధీ గ్రామ సౌభాగ్య ఆశ్రమం ఆవరణంలో సభ వందనం జరిగినది. ఆశ్రమం వృత్తి విద్యాశిక్షణలో తరిఫీదు పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులు చరఖా ఏకాహం జరిపారు. ఆశ్రమ నిర్వాహకులైన శ్రీ వసుమూర్తి సుబ్బారావు దాపూడి సత్యనారాయణ విచారించారు. స్థానిక ప్రేమసమాజంలో కూడ వతకాలిష్కరణను శ్రీ వసుమూర్తి సుబ్బారావు జరిపారు.

బెల్లంపల్లి

అదిలాబాద్ జిల్లా బెల్లంపల్లిలో మహాత్మా గాంధి జన్మదినోత్సవం మండల కాంగ్రెసు కమిటీ అధ్యర్యాన జరిగినది. కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ అబ్దుల్ బాదర్, శ్రీ ఎం. రాజమల్లు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. సాయంత్రం మండల కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ ఎం. రాజమల్లు శ్రీ కె. దుర్గయ్య, కార్యదర్శి శ్రీ అబ్దుల్ బాదర్ ఉపన్యసించారు.

మార్కాపురం

గాంధి జయంత్యుత్సవాల సందర్భంగా స్థానిక కాంగ్రెస్‌వారి యాజమాన్యాన ప్రకాశభవనంలో గాంధీ జయంతి, లాల్‌బహదూర్ శాస్త్రి జన్మదినోత్సవ జరిగినవి. పేద కొండి పిల్లలకు, కష్టురోగులకు, వృద్ధస్త్రీలకు, గర్భిణీ స్త్రీలకు, కుంటి, గ్రుడ్డి మొదలైన వికలాంగులకు ఆహారపదార్థాలు పంచారు. మధ్యాహ్నం నాలుగువందలమంది బీద బాల బాలికలకు దుస్తులు వస్త్రాలను పంచారు. వస్త్రదానం నెలూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ పహిరు వ్యయంతో జరిగాయి. కార్యక్రమానికి మాజీ పోలీస్ వెల్ఫేర్ జిల్లా ఇన్‌స్పెక్టరు శ్రీ గుంటూరు సుబ్బారామయ్య అధ్యక్షత వహించారు. ఆహూతులకు కార్యదర్శులు శ్రీ అప్పల నాయుడు గుప్త, శ్రీమతి అప్పల వెంకట లక్ష్మీదేవి వందన సమర్పణం చేశారు.

రేపల్లె

మహాత్మాగాంధీ 98 వ జయంతి ఉత్సవం సందర్భంగా ఇక్కడి నెహ్రూ విగ్రహం వద్ద స్వాతంత్ర్యయోధుడు శ్రీ కొండూరి సీతారామయ్య కాంగ్రెసు జండాను ప్రతిష్ఠించారు. పాతటౌన్ లో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రీ కొల్లూరి సాంబమూర్తి గాంధీ విగ్రహంవద్ద జండా ప్రతిష్ఠాపన చేశారు. మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బిద్దాబత్తిని శుర్యయ్య ఆహూతులకు స్వాగతం చేశారు.

పెదకూరపాడు

పత్రికాలోకి తాలూకా పెదకూరపాడు హరిజనవాడలో నెహ్రూ స్మారక గ్రంథాలయం వద్ద గ్రంథాలయం స్థాపకులు శ్రీ తురకా జోసఫ్ అధ్యర్యాన గాంధీ జయంత్యుత్సవం జరిగినది. ఉదయం శ్రీ మన్నవ వెంకట్రావు జాతీయపతాకం ఎగురవేశారు. శ్రీ ఏ తిరువతయ్య అధ్యక్షతన సభ జరిగినది. శ్రీ దేవకోటి సుబ్బారావు వందన సమర్పణంతో సభముగిసినది.

మంగళగిరి

స్థానిక "లర్న్ సెంటర్"లో గాంధి జయంత్యుత్సవం జరిగినది. సమావేశానికి శ్రీ ఎం. వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు డి. కోటారామయ్య, పున్నావ కోటేశ్వరరావు గుప్త, బట్టు హరిబాబు, బి. ఎస్. నాగభూషణం, తదితరులు ప్రసంగించారు. శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి జన్మదినోత్సవం కూడ ఇక్కడ జరిగినది. సమావేశానికి శ్రీ బట్టు హరిబాబు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. కె. వి. గుప్త ఎం. వీరాంజనేయులు, బి. ఎస్. నాగభూషణం, బట్టు నాగభూషణం తదితరులు ప్రసంగించారు. శ్రీ డి. వీ. రామయ్య వందన సమర్పణంచేశారు.

నరసరావుపేట

పట్టణంలో పంచోట్ల జండాలు ఎగురవేశారు. స్థానిక హరిజనవాడలో జెండా పూరేగింపులు జరిగి ఏడుచోట్ల జండా ప్రతిష్ఠాపనలు జరిపారు. కళాశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ శ్రీ ఇరింద్ర రంగనాయకులు అధ్యక్షతన సభ జరిగినది, క్రిస్టియన్ కాలేజిలో కైస్తవ కాంగ్రెసు కార్యకర్తల అధ్యర్యాన బహిరంగ సభ జరిగినది.

మంటాడ

కృష్ణాజిల్లా మంటాడలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళారి వెంకట కృష్ణారావు నాయుడు అధ్యక్షతన సమావేశం జరిగినది. శ్రీయుతులు గరికపాటి కృష్ణారావు పురి శ్రీరంగారావు, కళారి రామచంద్రరావు, పురి వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. శ్రీ పెదుగు పాండురంగారావు వందన సమర్పణం చేశారు.

పార్వతీపురం

శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం శ్రీ గాంధీ సత్రంలో శ్రీ పోతుల గున్నయ్య నీరసం అన్నదానం నిమిత్తం రు. 53 ఇచ్చారు. 120 మంది నీరసులకు అన్నదానం జరిపారు. కార్యక్రమాన్ని శ్రీయుతులు బెలగాం లక్ష్మీనారాయణ, పరిపురం వెంకటరమణ, పిలుపు స్వామిబాబు మరి కొంతమంది కార్యకర్తలు నిర్వహించారు.

కర్నూలు

పట్టణ కాంగ్రెసు అధ్యర్యాన ప్రెసిడెంటు పాలాది నారాయణ అధ్యక్షతన ఇక్కడ గాంధీ జయంతి జరిగినది. శ్రీయుతులు ఉప్పెల్లి గిడ్డయ్య, దొరణాల వెంకటరత్నం, అబ్దుల్ గఫూర్, ఎం. రామకృష్ణారెడ్డి, ఎం. హుస్సేనప్ప, వై. వి. సుబ్బన్నాయుడు, పి. జి. సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. పాఠశాలలో గాంధీ పాడుగులోని గాంధీజీ విగ్రహానికి పూజలు జరిగాయి. శ్రీ ఎం. వీ. సుధాకర్ జండాను ఎగురవేశారు.

తెనాలి

డాక్టరు వెంపటి సూర్యనారాయణ అధ్యక్షతన నడుస్తున్న స్థానిక సర్వోదయ పాత్ర కార్యాలయంలో గాంధీ జయంతి ఉత్సవం జరిగినది. సర్వోదయం కార్యకర్తలు, శ్రీ కృష్ణాకుమ్మ అనుసరణ కార్యకర్తలు, విద్యుజ్జనులు, సర్వోదయ అభిమానులు పాల్గొన్నారు. ఉదయం ప్రార్థన, ఇందిర సూత్రయజ్ఞంతో కార్యక్రమం ప్రారంభమైనది. సర్వోదయ కార్యాలయ లో శ్రీ వేలంతం శ్రీలక్ష్మీదేవి కర్మ జాతీయపతాకను ఆవిష్కరించారు. స్థానిక హైస్కూళ్ళు, కాలేజీల విద్యార్థిని విద్యార్థులకు "గాంధీజీ జీవిత విశేషాలు", "గీతాసందేశం" అనే వివిధ యాంలలో వక్తృత్వంపోటీ జరిగినది. వి.ఎస్ ఆర్ కాలేజి విద్యార్థి మాదల వెంకటేశ్వరరావు సర్వోదయ హిందీ విద్యాలయం విద్యార్థిని కళ్యాణపు స్వర్ణాలక్ష్మి ప్రథమ బహుమతులు అందుకున్నారు. రాట్నం, తకిలీ పోటీలలో 35 మంది పాల్గొన్నారు. రాట్నంలో వి. ఎస్. ఆర్. కాలేజి విద్యార్థి వి హెచ్. కాశ్యరావు, హైస్కూలు విద్యార్థిని ఉప్పల పుష్పావతి ప్రథమ బహుమతి అందుకున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అఖండ యజ్ఞం సమాప్తమైనది.

సాయంత్రం హిందీ మహావిద్యాలయం ప్రధానాచార్యులు శ్రీ బోయపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. వక్తలు ప్రముఖులు గాంధీ సిద్ధాంతాలను ఉపన్యసించారు. శ్రీమతి కొల్లా తాయారమ్మ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు వితరణ చేశారు. శ్రీ తెల్లాపుల వెంకటేశ్వరగుప్త హరిజన కాలనీలో జరిపారు. ఉచిత సంగీతకార్యక్రమం జరిగినది. శ్రీ చర్ల జనార్దనస్వామి వందన సమర్పణతో చేశారు.

నెహ్రూ చిల్డ్రన్స్ లైబ్రరీ-కం-క్రీడా మేనన్ సెంటర్ ఈ జయంత

విమానాల సిబ్బంది వైద్య సదుపాయాలు

మందుల ఉత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించాలని శ్రీ అర్జున్‌సింగ్ సూచన

ఢిల్లీలో శాస్త్రవేత్తల గోష్ఠికి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6—

వైమానిక సిబ్బందికి అవసరమైన మందుల విషయంలో దేశం స్వయం సమృద్ధిని సాధించవలసినదిగా ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ విన్న విజ్ఞప్తి చేశారు

ఇండియన్ ఎయిర్ - మెడికల్ సొసైటీ సొమ్మిదవ వార్షిక సమావేశం సందర్భంలో రెండు రోజులపాటు జరిగే శాస్త్రీయ విషయాల గోష్ఠికి వైమానిక దళం ప్రధానాధికారి ప్రారంభోత్సవం చేస్తూ, మందుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశాలపై ఆధారపడే స్థితికి స్వస్తి పలికాలని అన్నారు.

విజ్ఞాన విషయాలలో పరస్పర సహకారాన్ని మాత్రం విదేశాల నుంచి పొందవచ్చునని అయన సూచించారు.

వైమానిక దళంలో విమానాల ప్రమాదాల సమస్యను గురించి అయన ప్రస్తావించి, ఈ విషయంలో పరిస్థితి మెరుగుపరచడానికి మార్గాలను అన్వేషించాలని అయనన్నారు. ప్రజలలో విశ్వాసం కలుగజేయడానికి కృషి చేయాలని అయన సూచించారు.

భారత వైమానిక సిబ్బందికి పుష్టికరమైన పోషకాహారాన్ని నిర్ణయించాలని అయన శాస్త్రవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

వైమానిక దళం వైద్యశాఖ డైరెక్టరు ఎయిర్ వైస్ మార్షల్ ఎస్. ఎన్. భట్టాచార్జీ మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న పరిశోధన వైమానిక సిబ్బందికి అవసరమైన మందులను ఉత్పత్తి చేయడంలో కల్పితశాస్త్రానుసంధానపరచవలసినదే అగత్యాన్ని వ్యక్తపరచారు.

ఈ గోష్ఠికి త్రివిధ దళాలకు చెందిన ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు.

పమ్మంలో కళాకారులకి ప్రభుత్వం సన్మానం

పమ్మం, అక్టోబరు 6—ప్రముఖ రంగస్థల నటులు, కవి, గాయకులు, గ్రంథాలయోద్యమ విశ్వాసకులు అయిన శ్రీ మామిడి సూరి నాగభూషణరావును మొన్న రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇక్కడ సన్మానించారు. పకట పమ్మం జిల్లా కలెక్టరు పరిమళ శ్రీమతి కాంతా కృష్ణన్ అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాధికారి శ్రీ ఎం. రవీంద్రనాథం స్వాగతం పలికారు.

సన్మానితులు ప్రతిభను ప్రశంసిస్తూ శ్రీయుతులు ఇదితాల నీలకంఠరావు, ఊటుకూరు సత్యనారాయణరావు, కొలిపాక మధుసూదనరావు, మామిడి వరప్రసాదరావు, పల్లా కొట్టు వెంకటేశ్వర్లు, షేక్ అహ్మద్ షేక్, తక్కెళ్లపాటి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ నాగభూషణరావు ఉపన్యసిస్తూ సమాధానం చెప్పి, స్వీయ కవితాగానంచేశారు.

కాకినాడలో స్టీల్ కంపెనీకి చెందిన జెమ్ షెడ్‌పూరు తర్కుల్‌లో అగ్రస్థానం

కాకినాడలో, స్టీల్ కంపెనీకి చెందిన జెమ్ షెడ్‌పూరు తర్కుల్‌లో అగ్రస్థానం, ఉక్కు ఉత్పత్తి తగ్గినట్లు బొంబాయి వార్త.

మైసూరు రాష్ట్రంలో పి. ఎస్. పి. పోటీ

110 శాసన సభ, 15 లోకసభ స్థానాలకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బళ్లారి, అక్టోబరు 6— రానున్న జనరల్ ఎన్నికలలో ప్రజాసోషలిస్టు పార్టీ మైసూరు రాష్ట్రంలో 110 శాసన సభ, 15 లోక సభ స్థానాలకు పోటీచేయడానికి నిర్ణయించుకొన్నట్టు ప్రొవిన్షియల్ పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులు శ్రీ ముల్కా గోవిందరెడ్డి తెలియజేశారు.

రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని ఏకపక్షమైన కాంగ్రెసు ప్రభుత్వాన్ని పదభ్రష్టుడానికి ముందుకువచ్చి తగు ప్రణాళికను నిర్ణయించుకొనవలసి వున్నదని అయన అన్నారు.

లక్నోలో జరుగుతున్న జనరల్ కౌన్సిల్ సమావేశంలో తమ పార్టీ "ఎన్నికల ప్రణాళిక"ను గురించి చర్చిస్తున్నదని అయన పేర్కొన్నారు.

భూమి తగాదావల్ల ఇరువర్గాలకు కొట్లాట

సీతనాగరంలో ఎనిమిది మందికి గాయాలు

పర్వంపేట, అక్టోబరు 6— వరంగల్లు జిల్లా పర్వంపేట తాలూకా సీతనాగరంలో భూమి తగాదావల్ల రెండు వర్గాల మధ్య గత నెల 28 వ తేదీన జరిగిన కొట్లాటలో ఎనమండుగురికి గాయాలు తగిలాయి. క్షతగాత్రులైన వారిలో పరంగల్లు హాస్పిటల్‌కు పంపారు. మరి నలుగురు పర్వంపేట హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.

సుమారు కొన్ని సంవత్సరాలనుంచి ఈ గ్రామానికి దగ్గరలో వున్న కొన్ని ఎకరాల బుషికి భూమిపై రెండు వర్గాలలో, ఒకరికి చెన్నై, మరొకరికి కర్జా వుంది కొన్ని రోజులక్రితం ఒక వర్గం వారు మొదట దున్నారని, తరువాత రెండవ వర్గంవారు వాగళ్ళు కట్టి విత్తనాలు వేస్తుండగా ఇరువర్గాలమధ్య ద్వేషాలు పెరిగి కొట్లాట జరిగినదని తెలుస్తున్నది.

పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

హైదరాబాద్‌లో దక్షిణ మధ్య రైల్వేమండలానికి ప్రారంభోత్సవం చేస్తున్న కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను, అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని చిత్రంలో చూడవచ్చు

దుర్గపూజ రోజులలో స్పెషల్ రైళ్ళు

సదపడానికి ఆగ్నేయ రైల్వే నిశ్చయం

కలకత్తా, అక్టోబర్ 6 — అక్టోబర్ 18 - 28 వ తేదీల మధ్య దుర్గపూజ పండుగ సందర్భంగా 28 మెయిల్, ఎక్స్‌ప్రెస్, పాసింజరు రైళ్ళను అదనంగా నడపాలని ఆగ్నేయ రైల్వే నిశ్చయించింది.

హౌరా నుంచి మద్రాసు, పూరి, రాంచి, రూర్కెలాలకు మెయిల్, ఎక్స్‌ప్రెస్‌లు; హౌరా, ముక్రదరపూర్, పూరి, టిటాగర్‌లకు మధ్య పాసింజరు రైళ్ళను పెంచుతారు. ఈ పవిత్ర దినాల సందర్భంలోనే హౌరా నుంచి పూరికి రెండు ప్రత్యేక రైళ్ళను ఆగ్నేయ రైల్వే నడుపుతుంది.

విజయవాడలో బియ్యం మిల్లుల నుంచి సరాసరి డీలర్లకు సరఫరా

15 వ తేదీ నుంచి అమలుకు సబ్-కలెక్టరు అంగీకారం : కిలో 73 పైసలకు తగ్గింపు

విజయవాడ, అక్టోబర్ 6- పేద కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజ నాయకత్వాన ప్రతినిధివర్గంవారు తిరిగి ఈ రోజున విజయవాడ సబ్-కలెక్టరును కలుసుకొని అక్కడ్లో బియ్యం-మంచిది-పరవమైనదరకు అమ్మడానికి వీలుగా మిల్లుల నుంచి బియ్యం డీలర్లకు సరాసరి సరఫరాచేయడం ముఖ్యమైన పనిగా పట్టుచెప్పారు.

సబ్-కలెక్టరు అందుకు అంగీకరించి, ఈ నెల 15 వ తేదీనుంచి మిల్లులవారే డీలర్లకు బియ్యం సరఫరాచేసేటు ఉత్తరువు లిస్తామన్నారు.

ఈ నెల 15 వ తేదీనుంచి అక్కడ్లో బియ్యం కిలో మనూరు 73 పైసలకే ప్రజలకు సరఫరా కాగలదని భావిస్తూ, ప్రతినిధి వర్గంవారు తమ హర్షం వెలిబుచ్చారు. వీరి కాంగ్రెసువారి ప్రయత్నాలు ఫలించినందుకు పట్టణ ప్రజలుకూడా సంతసం కనబరచారు.

రాయబారవర్గంలో శ్రీయుతులు మల్లెల శ్రీరామమూర్తి, కుందేరు సత్యనారాయణ, పందిరాజు శివామకృష్ణయ్య, పై. వి. రాఘవరావు, సిహెచ్. వెంకట్రావు, కోట సుబ్రహ్మణ్యం, బయన వీరరాఘవరావు, ఆర్. మస్తానయ్య, జి. సూర్యనారాయణరాజు, బైరెడ్డి దుర్గారావు పాల్గొన్నారు.

భీమవరం కళాశాలలో శ్రీ సంజీవదేవ్ ప్రసంగం

భీమవరం, అక్టోబరు 6— ప్రముఖ కళాచేత, రచయిత శ్రీ సంజీవదేవ్‌కు స్థానిక సాహిత్యవేత్త, వక్తక ప్రముఖ శ్రీ కటకత్తి వెంకన్న గుప్త మూడవ తేదీ సాయంత్రం ఫాలిటెక్నిక్ కాలేజీ ఆవరణంలో సన్మానించారు. శ్రీ వంగర అచ్చయ్య శ్రీ సంజీవదేవ్ కళాసేవను ప్రశంసించారు. శ్రీ సంజీవదేవ్ తగురీతిన సమాధానం చెప్పారు.

పిదప శ్రీ సంజీవదేవ్ స్థానిక డి. ఎన్. ఆర్. కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల సమావేశంలో ఉపన్యసించారు. "అశేంద్రియ మనస్తత్వం" అనే అంశంపై అయన ప్రసంగించారు.

సభకు శ్రీ ఇ. లక్ష్మీనరసరావు అధ్యక్షత వహించారు.

క్రీడాభిరామం

అంతర్విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ పోటీలలో ఉస్మానియా విజయం

త్రివేంద్రం, అక్టోబరు 6— దక్షిణ మండలం అంతర్విశ్వ విద్యాలయం బ్యాడ్మింటన్ పురుషుల ఫైనల్స్‌లో ఉస్మానియా జట్టు నిన్న నాగపూర్ జట్టును 3.1 తేడాతో ఓడించింది.

మహిళల ఫైనల్స్‌లో కేరళజట్టు నాగపూర్‌ను 2.1 తేడాతో ఓడించింది.

స్కోర్ వివరాలు: మహబూబ్ అలీ (ఉస్మానియా), అగర్వాల్ (నాగపూర్)ను 15.8, 15.3 తేడాతోను, వి. పోపీ (నాగపూర్) వస్వాల్కర్ (ఉస్మానియా)ను 15.3 15.12 తోను మహబూబ్ అలీ, (ఉస్మానియా), అగర్వాల్, పోపీ (నాగపూర్) లను 15.5, 15.10 తేడాతోను ఓడించారు. వస్వాల్కర్ (ఉస్మానియ) అగర్వాల్ (నాగపూర్)ను 10.15, 17.15. 15.12 తేడాతో ఓడించారు.

తంతి తపాలాశాఖ వాలీబాల్ పోటీలు

హైదరాబాద్, అక్టోబరు 6—

అఖిలభారత తంతి - తపాలాశాఖ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ మొదటి రౌండ్‌లో ఢిల్లీ జట్టును మద్రాసు జట్టు ఓడించింది.

లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రారంభమైన ఈ పోటీలో గెలిచిన మద్రాసు జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో ఉత్తర ప్రదేశ్‌తో అడవలసివుంది.

ఈ చాంపియన్‌షిప్ పోటీలకు ఆంధ్ర వర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్ ప్రారంభోత్సవం జరిపారు.

వివిధ ప్రాంతాలకు చెందిన 15 జట్టులు ఈ పోటీలలో పాల్గొంటున్నవి.

నిన్న జరిగిన పోటీల పరితాలు ఇవి: ఢిల్లీని మద్రాసు 15.4, 15.8, తిరిప్పూను మైసూర్ 15.4. 15.1; గుజరాత్‌ను రాజస్థాన్ 15.1. 15.8: పశ్చిమ బెంగాల్‌ను మధ్యప్రదేశ్ 15.6, 15.8, అస్సాంను మహారాష్ట్ర 15.8. 15.1, కేరళను పంజాబ్ 15.6. 15.1. బీహార్‌ను ఉత్తరప్రదేశ్ 15.4, 15.4. తేడాతోను ఓడించాయి.

డి. సి. ఎం. ఫుట్‌బాల్ పోటీలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6— డి.సి.ఎం. ఫుట్‌బాల్ పోటీలో ఒన్న ఆంధ్రప్రదేశ్ పోలీస్ బెంగాల్ ఇంజనీరింగ్ గ్రూపుల మధ్య పోటీ డ్రాతో ముగిసింది.

రెండు జట్టులో ఎవరూ ఒక్క గోలు కూడా చేయలేదు. మరొక పోటీలో లీడర్స్ క్లబ్ (జలంధర్), పీటీక్లబ్ (ఢిల్లీ) ని 5.1 తేడాతో ఓడించింది.

అంతర్విశ్వ విద్యాలయాల ఈత పోటీలు

కలకత్తా, అక్టోబర్ 6— అంతర్విశ్వ విద్యాలయ ఈత పోటీలు 20 వ తేదీనుంచి ఇక్కడ ప్రారంభమౌతాయి.

ఈ పోటీలలో మొత్తం 16 యూనివర్సిటీలు పాల్గొంటున్నాయి.

గుజరాత్ నుంచి పురుషులజట్టు పాల్గొనడం లేదు.

ఈత పోటీలలో తూర్పింది యూనివర్సిటీలు పాల్గొంటున్నట్టు పోటీల నిర్వహణ కమిటీ కార్యదర్శి శ్రీ డి. కె. చౌదురి ప్రకటించారు:

కలకత్తా, జాదవ్‌పూర్, లక్నో, ఇండోర్, పంజాబ్, బొంబాయి, నాగపూర్, పూనా, గుజరాత్, బెనారస్ హిందూ యూనివర్సిటీ, రాజస్థాన్, మైసూరు, బరోడా, ఢిల్లీ, ఉస్మానియా, వారణాసి సంస్కృత విశ్వ విద్యాలయం.

శ్యామసుందర్ మెమోరియల్ టేబుల్ టెన్నిస్ పోటీలు

గుంటూరు, అక్టోబర్ 6—

గుంటూరు యూత్ లీగ్ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా 21 వ తేదీనుంచి 18 వ తేదీ వరకు టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్స్‌ను నిర్వహిస్తారు. యూత్ లీగ్ వ్యవస్థాపకులైన శ్రీ జి. శ్యామసుందర్ జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహిస్తారు.

పురుషుల సింగిల్స్, పురుషుల డబుల్స్, పురుషుల సింగిల్స్, పురుషుల డబుల్స్, పురుషుల నాన్ మెడలిస్టు సింగిల్స్, పురుషుల డబుల్స్, బాలుర సింగిల్స్, బాలుర డబుల్స్, శ్రీల సింగిల్స్, శ్రీల డబుల్స్‌లో పోటీలు జరుగుతాయి.

గోవవరంలో ఉచిత వైద్య చికిత్సాకేంద్రం

సంధ్యాల రెడ్‌క్రాస్ సభ్యుల ఆదర్శ సేవలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సంధ్యాల, అక్టోబరు 6— ఇక్కడకు అతిసమీపాన దూరాన గల గోవవరంలో సంధ్యాల రెడ్‌క్రాస్ సభ్యులు, డాక్టర్లు శ్రీయుతులు మోహన్‌రావు హరనాథరావు, తిరుపతిరావు నిర్వహించే ఉచిత చికిత్సా కేంద్రానికి సబ్-కలెక్టరు శ్రీ ఆర్. కె. ఆర్. గోనెల మొన్న ప్రారంభోత్సవం చేశారు.

కార్యక్రమ సభ్యులు శ్రీ మల్లు సుబ్బారెడ్డి రెడ్‌క్రాస్ సంస్థ ధ్యేయం మేరకు ప్రస్తుతం పేదవారికి ప్రజలకు సంస్థ తరపున ఉచిత చికిత్స చేయడం శ్లాఘించవలసిన విషయమన్నారు.

సంధ్యాల వి. డి. ఓ. శ్రీ జి. పుల్లారెడ్డి చికిత్సా కేంద్రాన్ని గోవవరం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయించారు. చికిత్సకు కావలసిన మందులను స్థానిక బి.ఎల్. జి. డి. అధికారి శ్రీ బాలయ్య ఉచితంగా ఇస్తున్నారు.

డాక్టర్లు 170 మంది వ్యాధిగ్రస్తులను పరీక్షించి, వారికి కావలసిన మందులందించి, మాత్రలను వారానికి సరిపోయేటు ఇచ్చారు ప్రతివారం ఒకజట్టు డాక్టర్లువచ్చి ఇక్కడ చికిత్సచేస్తుంటారు.

స్థానిక పెద్ద ఏజంటు శ్రీ బాలసుబ్రహ్మణ్యం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

శ్రీ పెళ్ళకూరు గోపీకృష్ణచే 29 వ సారి రక్తదానం

మద్రాసు, అక్టోబర్ 6—నెల్లూరు ప్రముఖుడు, స్థానిక ప్రత్యేక గౌరవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు "ప్రాణదాత" శ్రీ పెళ్ళకూరు గోపీకృష్ణ మూడవ తేదీన హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో అర్హుల ప్రాణ రక్షణార్థం 29 వ సారి రక్తదానంచేశారు.

కాంగ్రెసు అభ్యర్థుల ధరావతు వెనుత్తం

తగ్గింపుకు గుంటూరుజిల్లా స్వాతంత్ర్యయోధుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, అక్టోబర్ 6 — గుంటూరుజిల్లా రాజకీయ యోధుల కార్యకర్తల సమావేశం నాలుగవ తేదీ సాయంత్రం ఇక్కడి శ్రీరంగరుచి సత్రంలో శ్రీ ముబాద కుమారస్వామి అధ్యక్షతన జరిగినది.

రానున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి డుమములను వంద రూపాయలకు మించకుండా చేయవలసినదిగా కాంగ్రెసు పెద్దలను కోరుతూ తీర్మానించారు.

కనీసం మూడు నెలలపాటు జైలుశిక్ష అనుభవించినకాంగ్రెసువారికి నెలకు రు50లు జీవితభృతిని నిర్ణయించినందుకు ఈ సభవారు మద్రాసు ప్రభుత్వం వారికి తమ కృతజ్ఞతాభివందనము తెలియచేశారు.

కాంగ్రెసు టిక్కెట్టుకు శ్రీ దళవాయి సుబ్బరామయ్యదరఖాస్తు

విజయవాడ, అక్టోబర్ 6— విజయవాడ మునిసిపల్ వైస్-చెయిర్మన్ శ్రీ దళవాయి సుబ్బరామయ్య విజయవాడ పట్టణ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి పోటీ చేయనలచి కాంగ్రెసు టిక్కెట్టుకై నేడు ఏ. ఐ. సి. సి. కార్యాలయానికి దరఖాస్తు పంపారు.

శ్రీ సుబ్బరామయ్య 1938 నుంచి విజయవాడ మునిసిపల్ కౌన్సిలర్. అయన రెండు సార్లు మునిసిపల్ వైస్-చెయిర్మన్ పదవికి ఎన్నికయారు. శ్రీ సుబ్బరామయ్యకు విజయవాడలో అనేక ప్రజాహిత సంస్థలతో సంబంధం వుంది.

విజయనగరంలో పది పూరిండ్లు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, అక్టోబర్ 6— ఇక్కడి లంకాపట్నం అనే హరిజన నివాసస్థలంలో మూడవ తేదీన పది పూరిండ్లు దగ్ధమయాయి రెండు వేల రూపాయలకు పైగా ఆస్తినష్టం సంభవించినది.

పైర్ ఆఫీసరు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో సహా వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చారు.

గుజరాత్‌లో అయిదు నిర్దిష్ట ప్రదేశాలలో సహకార పద్ధతిపై గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాన్ని పరీక్షాత్మకంగా అమలుపరచనున్నట్టు అహ్మదాబాద్ వార్త.

ధరలు

విజయవాడ, అక్టోబర్ 6—

[illegible]	81[illegible]
[illegible]	475.00
పాలకొల్లు కొత్త	280.00
పాతవి	370.00
పాలకొల్లు పాతవి	350.00
కొత్త	275.00

బులియన్ మార్కెట్

[illegible] 1 కిలోగ్రాము	849.[illegible]
[illegible] 10 గ్రాములు	3.60

బియ్యం ధరలు

[illegible] (కిలో) 100 కిలో	76.62
[illegible]	69.46

ధాన్యం ధరలు

[illegible] 75 కిలో	29.2[illegible]
[illegible] (కిలో)	35.26

అపరాలు

[illegible] 100 కిలో	78.00
పెసలు	1[illegible].00
పెసరపప్పు	96.00
కందులు	140.00
పీచుపప్పుగుమ్మడి	405.50
పీచుపప్పుగుమ్మడి (పాతది)	198.75
పీచుపప్పుగుమ్మడి (కొత్తది)	73.91

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, అక్టోబర్ 6—

రుపెగమూనె	4[illegible]3.91
[illegible]ముదంమూనె	330.00
పీచుపప్పుగుమ్మడి	43.50
పీచుపప్పుగుమ్మడి	158.00

హైదరాబాద్

హైదరాబాద్, అక్టోబర్ 6 —

శ్రీ కె.జయప్రకాశ్‌రామ్ అండ్ కో వారి పద్మ నేటి ధరవరలు ఈవిధంగా వున్నాయి. ఫోన్ నెం.43989).

(ధరలు 100 కె. జి. లకు)

పసుపు	120.00 124.00
కందులు	80.00 87.00
ఎర్రకందులు	75.00 80.00
పెసలు	98.00 103.00
మినుములు	111.00 114.00
శనగలు	155.00 162.00
వల్లఉలవలు	85.00 90.00
తెల్లఉలవలు	80.00 82.00
బెల్లం	55.00 80.00
తైదులు	61.00 63.00
చింతపండు	475.00 700.00
చింతపండు	125.00 175.00
నువ్వులు (ఎర్రవి)	180.00 185.00
కల్లిగడ్డలు	44.00 54.00
కుసుమలు	120.00 125.00
నువ్వులు (తెల్లవి)	190.00 230.00
వత్తిగింజలు	74.00 84.00
పెద్ద కందిపప్పు	116.00 118.00
చిన్న కందిపప్పు	105.00 107.00
పీచుపప్పు	115.00 123.00
పసియాలు	140.00 255.00
ఇలాతికాయ (కొత్తది)	82.00 100.00
ఇలాతి పలుకులు (పెద్దవి)	250.00 255.00
ఇలాతి పలుకులు (చిన్నవి)	187.00 178.00
ఆముదాలు	125.00 130.00
చిరపప్పు	145.00 151.00
గోధుమలు	135.00 150.00
ఎర్ర గోధుమలు	100.00 105.00
మక్కగోధుమలు	125.00 120.00
సెనగపప్పు	130.00 135.00
పలుకు నూనె	48.00 —

గుంటూరులో పన్నుల విధానం

రేట్ పేయర్ల సంఘం విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 6— పట్టణ రేట్ పేయర్ల సంఘం తరపున మొన్న ఇక్కడి శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రంలో సమావేశం జరిగినది.

పరమ మునిసిపల్ కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ రావెవూడి వెంకట సుబ్బారావు ప్రారంభిస్తూ, రేట్ పేయర్ల సంస్థ అవశ్యకతను వివరించారు.

రిటైర్డు ఇంజనీరు, రేట్ పేయర్స్ సంఘం ప్రెసిడెంటు శ్రీ అక్కినవ్రగడ లక్ష్మీనారాయణ సభకు అధ్యక్షత వహిస్తూ, 1960 లో పన్నుల పెంచిన విధానం అక్రమమని, చట్టవ్యతిరేకమని హైకోర్టు తీర్పునిచ్చినా కూడ పురపాలక సంఘం సుప్రీంకోర్టుకు తిరిగి అపీలుకు వెళ్ళి విజయించినందుకు తమ విచారాన్ని వ్యక్తపరచారు. ఈ వివాదం సుప్రీంకోర్టుకు వెడితే ప్రతిమనిషి తప్పదన్నారు.

శ్రీయుతులు గుండు కృష్ణమూర్తి, జమిలి సమ్మాన్దార్, వరహాలరావు, పన్నాల లక్ష్మీనారాయణశాస్త్రి కూడా ఉపన్యసించారు.

మునిసిపాలిటీ సుప్రీంకోర్టుకు అప్పీలు దేయబోవడాన్ని నిరసిస్తూ, కింది మూడు కోర్టుల తీర్పుల దృష్ట్యా తిరిగి అపీలుచేసే ప్రయత్నాన్ని విరమింపచేయవలసినదిగా కోరుతు తీర్మానించారు. అవసరమైతే పట్టణ రేట్ పేయర్స్ సంఘంతరపున సుప్రీంకోర్టులో ప్రతిపక్షంచేయడానికి సిద్ధపడగలదని తీర్మానించారు.



Printed and Published by K. L. N. Prasad
at Andhra Printers Ltd., Vijayawada-2.
Editor: Narla Venkatswara Rao.

పాదువుకు
సమర్థతకు
అసలు "మైకో" విభాగాలనే
గట్టిగా కోరండి!



MICO
LICENCE BOSCH
మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు

అధికారిక అమ్మకపు ప్రతినిధులు:
దుర్గ డీజిల్ హౌస్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ-2. ■ నేషనల్ ఆటో & జోర్డ్‌మెర్ స్టోర్స్, కాళేశ్వరరావు రోడ్, అప్పింగ్‌హామ్ పేట పి. ఓ. విజయవాడ. పయోనీర్ ఆటోమొబైల్స్, ఎంబర్ రోడ్, గుంటూరు-1. ■ ప్రెమియర్ ఏజన్సీస్, డోర్ నెం. 141, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ■ శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ప్రైవేట్) లిమిటెడ్, పి. బి. నెం. 42, సుడాన్ రోడ్, కాకినాడ-1. ■ శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ప్రైవేట్) లిమిటెడ్, శాలంపూడి, అంబర్ రోడ్, విజయవాడ-2. ■ శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ప్రైవేట్) లిమిటెడ్, నాగార్జున రోడ్, వాల్తేర్ ఆర్. ఎస్. విశాఖపట్నము-4. ■ స్వస్తిక్ ఏజెన్సీ & ఇంజినీరింగ్ కార్పొరేషన్, రంగనాయకుల పేట, ఎంబర్ రోడ్, నెల్లూరు.

MC-F-18-TE